**విషయ సూచిక** (Table of Contents)


43. తండ్రియైన దేవుడు (God the father)

44. కుమారుడైన క్రీస్తు (Jesus the son)

45. పరిశుద్ధాత్మ (Holy spirt)

46. మానవ స్వభావము (Nature of man)

47. దేవుని వాక్యపు శక్తి (The power of the word)

48. దేవుని ధర్మశాస్త్రము (The word as law)

49. దేవుని సువార్త (The word as Gospel)

50. రక్షణ (Salvation)

51. బాప్తీస్మము (Baptism)

52. ప్రభురాత్రి భోజనము (Lords supper)

53. ఆరోహణము మరియు రెండవ రాకడ (Asceorson and the second coming)

54. తీర్పు (Judgement)

55. దూతలు (Angels)

56. అపవాది (Satan)

## 43. తండ్రియైన దేవుడు

**కీర్తనలు 103.**

1. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము.
నా అంతరంగము నసున్న సమాస్తమా,
ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.
2. నా ప్రాణమా, యెహోవాను సన్నతించుము
ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము.
3. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు
నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు
4. సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు
కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు.
5. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగు చుండునట్లు
మేలుతో నీ హృదయమును తృప్తి పరుచుచున్నాడు.
6. యెహోవా నీతిక్రియలను జరిగించుచు బాధింపబడు
వారికందరికి న్యాయము తీర్చును.
7. ఆయన మోషేకు తన మార్గములను తెలియజేసెను
ఇశ్రాయేలు వంశస్థులకు తన క్రియలను కనుపరచెను.
8. యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు
దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలవాడు.
9. ఆయన ఎల్లప్పడు వ్యాజ్యెమాడువాడు కాడు
ఆయన నిత్యము కోపించువాడు కాడు.
10. మన పాపములను బట్టి మనకు ప్రతికారము చేయలేదు.
మన దోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు.
11. భూమికంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో
ఆయనయందు భయభక్తులు గలవారి యెడల ఆయన
కృప అంత అధికముగా ఉన్నది.
12. పడమటికి తూర్పు ఎంత దూరమో
ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచియున్నాడు.
13. తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు
యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును.
14. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది.
మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసి కొనుచున్నాడు.
15. నరుని ఆయువు గడ్డివలెనున్నది
అడవి పువ్వు పూయునట్లు వాడు పూయును.



16. దానిమీద గాలి వీచగా అది లేకపోవును.
ఆ మీదట దాని చోటు దాని నెరుగదు.
17. ఆయన నిబంధనను గైకొనుచు ఆయన కట్టడల ననుసరించి
నడుచుకొను వారి మీద యెహోవా యందు భయభక్తులు గలవారిమీద
18. ఆయన కృప యుగయుగములు నిలుచును
ఆయన నీతి వారికి పిల్లపిల్ల తరమున నిలుచును.
19. యెహోవా ఆకాశమందు తన సింహాసనయును స్థిరపరిచి యున్నాడు.
ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయుయున్నాడు.
20. యెహోవా దూతలారా,
ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చుబలశూరూలారా,
ఆయనను సన్నుతించండి
21. యెహోవా సైన్యములారా,
ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా,
మీరందరు ఆయనను సన్నుతించుడి.
22. యెహోవా ఏలుచుండు స్థలములన్నిటిలో నన్ను
ఆయన సర్వకార్యములారా, ఆయనను స్తుతించుడి.
నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము.

## **43.తండ్రియైన దేవుడు**(God the father)

### **ధ్యానాంశము - ప్రశ్నావళి ( కీర్తనలు 103 )**

**పరిచయం**: (INTRODUCTION) :- దేవుడు సర్వత్ర సమస్త ఉనికి యందు తన ప్రజలకు నమ్మదగిన వాడై యున్నాడు. సృష్టి ఆరంభము నుండి మరలా క్రీస్తు యొక్క ఆగమనము వరకు బైబిలు నందు ఈ నమ్మకత్వం సమస్త మార్గములో ఆ ఉనికి కలిగి యున్నట్టుగా గమనించగలము. తన యొక్క ప్రతి బిడ్డల పట్ల జాగ్రత్త తీసుకొని ప్రేమా మూర్తి యైన తండ్రిగా దేవుడు కనబడుచున్నాడు. ఎవ్వరు నశించడము ఆ తండ్రియైన దేవునికి ఇష్టము లేక అందరూ తనకు విధేయులవడం ద్వారా శిక్ష నుండి తప్పింపబడవలెనని ఎంతో సహనం గల తీర్పరియై యున్నాడు. ఆయన శక్తి గల దేవుడై యున్నాడు ఆయనకు అసాధ్యమైనది ఏదియు లేదు. మనము సేవచేయుటకు గాను ఈ వర్ణన దేవుని యొక్క ధర్శనముగా ఇవ్వబడియున్నది.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

తండ్రియైన దేవుని యొక్క గుణము అర్ధము చేసుకొనుటకు ప్రారంభించుట.

దేవుని యొక్క గొప్పతనమును మరియు ఆయన యొక్క ప్రేమను గుర్తించుట.

తండ్రి తనకు తాను ఏమి బయలు పరుచుకొన్నాడో గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE) తండ్రియైన దేవుని పట్ల భక్తి క్రమములో నిలబడుట.

ఈ విశ్వయంత్రమునకు ఆయన పాలకుడై యున్నాడని, ప్రతి ఒక్కరి జీవితములో పాలివాడై యుండి ప్రతి దినము నడిపించుచున్నాడని నమ్ముట.

**కార్యాలు** :(ACTIONS)

అన్ని విషయాలలో ఆయనకు భయపడి, ప్రభువును స్తుతియించవలెను.

సేవకులముగా ఆయన యొక్క గొప్పతనమును గూర్చి చాటిచెప్పవలెను.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

కీర్తనలు 18 : 1-3 " యెహోవా, నా బలమా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. యెహోవా నా శైలము, నా కోట, నన్ను రక్షించువాడు నా కేడెము, నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నా దేవుడు నేను ఆశ్రయించి యున్న నా దుర్గము. కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱ పెట్టగా ఆయన నా శత్రువుల చేతిలో నుండి నన్ను రక్షించును".

మలాకీ 3 : 6 " యెహోవానైన మార్పు లేనివాడను"

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :

యోహాను 1 : 12, 15 : 1 - 10

హెబ్రీ 12 : 7 - 11, మొదటి యోహాను 3 : 1,



### **ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. ఎందువలన కీర్తనకారుడు కీర్తన ప్రారంభమందు " ప్రభువును స్తుతించుము" అని తన ప్రాణమునకు ఆజ్ఞాపించుచున్నాడు ?

   ( కీర్తన 103 : 1, 2 )

   ( తండ్రి యైన దేవుని యొక్క గుణమును గూర్చి మరియు ఆజ్ఞ యొక్క స్పందనను గూర్చి ఆలోచించుము. కీర్తన కారుడు ప్రభువు యొక్క కొన్ని స్వభావములను పొందుపరచినట్లుగా, లోక సంబంధమైన జ్ఞానము కంటే ప్రభువునకు స్పందన తప్పక దేవుడు గొప్ప వాడని వ్యక్త పరచెను).

2. దేవుడు తన ప్రజలకు అనుగ్రహించిన కొన్ని ప్రయోజనములు ఏమిటి ?

   ( కీర్తన 103 : 3 - 5 )

   ( ఆయన వారి పాపములను క్షమించెను, రోగములను స్వస్థపరచెను, నరకమునుండి తప్పించి విమోచించెను, వారి పట్ల తన ప్రేమ, జాలి, దయ కరుణ అగపరెచెను, వారి కోరికను సిద్ధింపజేసి వారి ఆలోచన యావత్తు నెరవేర్చెను.)

3. దేవుడు తనకు తాను ఎలా బయలుపరుచుకొనెను ?

   ( కీర్తన 103 : 7 )

   ( తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు తన కార్యములు చేయుటకు మోషేకు దేవుడు తన్ను తాను బయలు పరచుకొనెను. మరియు దేవుడు తన స్వభవము ద్వారా కూడా తన్ను తాను బయలు పరచుకొనెను. ఆయన యొక్క సృష్టి మరియు కార్యాలు).

4. కీర్తనకారుడు చెప్పిన ప్రకారంగా దేవుడు తన ప్రజలతో ఎలాంటి సంబంధాన్ని కలిగి యున్నాడు ?

   ( కీర్తన 103 : 8,13 )

   ( దేవుడు కరుణా సంపన్నుడు మరియు కృపామయుడు, త్వరగా కోపపడే వాడు కాడు, అపారమైన ప్రేమ గలవాడు, తండ్రి తన పిల్లల పట్ల జాలిపడునట్లు జాలిపడువాడు ).

5. మన పాపములను బట్టి దేవుడు మన పట్ల ఎలా వ్యవహరించాడు ?

   ( కీర్తన 103 : 10 )

   ( మన పాపములను బట్టి మనకు ప్రతి కారము చేయలేదు. మన దోషములను బట్టి మనకు ప్రతి ఫలమియ్యలేదు ).

6. దేవుడు మనలను మన పాపము నుండి ఎంత దూరము చేసెను ?

   ( కీర్తన 103 : 12 )

   ( పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూర పరచి యున్నాడు ఇది యేసు తన బలియాగము ద్వార అనుగ్రహించి స్వేచ్ఛకు పటము లాంటిది).

7. తన ప్రజలకు దేవుని ప్రేమ ఎంత వరకు నిలుచును ?

   ( కీర్తన 103 : 17 ) ( యుగ యుగయులు ).

8. దేవుడు తన సింహాసనమును ఎక్కడ స్థిరపరచి యున్నాడు ?

   ( కీర్తన 103 : 19 ) ( పరలోకమందు ).

9. దేవుని రాజ్యము దేనిని పరిపాలించును ?

( కీర్తన 103 : 19 )

( ఆయన అన్నింటి మీద అనగా ఆకాశమందును భూమి మీదను ఆయన రాజ్యము చేయును ).

10. పరలోకమందు దేవుని దూతల మొదటి దేవుని యొక్క స్థానమేమిటి ?

( కీర్తన 103 : 20, 21 )

దూతలు ఆయన ఆజ్ఞకు లోబడి ఆయన వాక్యమును నెరవేర్చుచు ఆయనను స్తుతించును ).

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. కీర్తనకారుని వలె, దేవుడు గొప్పవానిగా తెలియపరుచుటలో మన భాద్యత ఏమిటి ? ఏ విధంగా మన భాద్యతను తెలియ పరుస్తాము ?

( కీర్తన 103 : 1 - 2 )

దేవుని యొక్క గొప్పతనాన్ని, ఆయన్ను స్తుతించడం, ఆయన నామాన్ని ఎత్తి పలకడం ద్వారా గొప్ప చేయడం మన భాద్యత పాటలు, ఆరాధన మరియు ప్రార్థన వలన ).

2. ఎందుచేత ప్రభువైన దేవుడు మన పాపములను  క్షమించాడనేది ప్రాముఖ్యమై యున్నది ? అది దేవుని గూర్చి మనకు ఏమి సూచించు చున్నది ?

( కీర్తన 103 : 3 )

పాపము పరిశుద్ధుడైన దేవుని నుండి మనలను వేరు చేస్తుంది, మనము నమ్మి మారుమనస్సు పొంది యేసు మన కొరకు అర్పణగా అప్పగించబడినాడని విశ్వసించినట్లయితే ఆయన మనలను క్షమించగల శక్తిమంతుడై యున్నాడు. క్షమించుట అనగా మన పాపభారమంతటి నుండి తప్పించగల శక్తిమంతుడై యున్నాడు. క్షమించుట అనగా మన పాపభారమంతటి నుండి తప్పించగల శక్తిమంతుడు దేవుడు. ఆయనకు విధేయులమైతే ఆ శక్తి మన పట్ల ప్రభావితము చేయును ).

3. దేవుడు మేలుతో మన హృదయమును తృప్తిపరుచును అనగా అర్థమేమిటి ?

( కీర్తన 103 : 5 )

( దీని అర్థమేమనగా మన అవసరతలేమిటో మనకు ఏమికావలెనో ఆయనకు తెలియును. ఆయన వాటిని మనకు సమకూర్చగల సమర్థుడు ).

4. విశ్వాసిగా దేవుడు తనను తాను బయలు పరచుకొంటాడని తెలుసుకోవడం ప్రాముఖ్యమై యున్నది ఎందుచేత ?

( కీర్తన 103 : 7 )

( ఎందుకనగా మనతో సహసంబంధమును పెంపొందించుకొనుటకు తనను తాను మనలో గుండా బయలు పరచుకొంటాడు ).

5. దేవుడు దయాదాక్షిణ్యపూర్ణుడని జ్ఞాపకముంచుకొనినపుడు కలిగే ప్రోత్సాహమేమి ?

( కీర్తన 103 : 8 - 13 ).

( దయా దాక్షిణ్యము అనగా మన బలహీనతలను మరియు మన భావాలను దేవుడు అర్థము చేసుకోవడము. మనము పాపులమై యుండగా ఆయన ఎరిగి యున్నాడని గ్రహించడము ముఖ్యము, మనమింకను పాపులమై యుండగా దేవుడు మనలను ప్రేమించెను. మనము మనపాపములను ఒప్పుకొని, మారుమనస్సు పొంది కడగబడడము అవసరమై యున్నది).



6. తండ్రిగా మనకు తల్లి తండ్రులను గూర్చి బోధించుటకు దేవుని యొక్క క్రమము ఏమై ఉంది ?

( కీర్తన 103 : 13 )

7. పడమటి తూర్పు ఎంత దూరమో అంత దూరముగా పాపమును వేరు చేసినప్పటి నుండి, విశ్వాసి వైపు చూసినపుడు అతనికి ఏమి కనబడును?

( కీర్తన 103 : 12 )

( యేసు క్రీస్తు రక్తము చేత కడుగబడిన శుద్ధి కాబడిన ఒక వ్యక్తిని ఆయన వలన క్షమాపణ పొంది ఆయనతో కలసి జీవించుచున్నప్పడు పాపము లేని వారిగా ఆయన ఎదుట తీర్పు పొందుదుము).

8. నిన్న, నేడు, నిరంతరం దేవుని యొక్క ప్రేమ ఏకరీతిగా యున్నాడని నీవు ఖచ్చితముగా నమ్మగలవా?

( కీర్తన 103 : 17 )

దేవుని ప్రేమ  నిరంతరము ఏకరీతిగా యున్నదని ఖచ్చితంగా గ్రహించగలము ఎందుచేతననగా ఆయన యుగములు యుండునని బైబిలు బోధించుచున్నది).

## 44) మత్తయి 17 : 1 - 13

**మత్తయి 17.**

1. ఆరు దినములైన తరువాత యేసు పేతురును
యాకోబును అతని సహోదరుడైన యోహానును వెంట
బెట్టుకొని యెత్తయిన యొక కొండమీదకి ఏకాంతముగా పోయి
వారి యెదుట రూపాంతరము పొందెను.
2. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను; ఆయన
వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను.
3. ఇదిగో మోషేయు ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాట లాడుచుండిరి
అప్పుడు పేతురు - ప్రభువా, మనమిక్కడ ఉండుట మంచిది;
నీకిష్టమైతే ఇక్కడ నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలీయాకు . ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదనని యేసుతో చెప్పెను.
4. అతడు ఇంకను మాటలాడుచుండగా ఇదిగో ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను, ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడని యొక శబ్దము ఈ మేఘములో నుండి పుట్టెను.
5. శిష్యులు ఈ మాట విని బోర్లపడి మిక్కిలి భయపడగా
6. యేసు వారి యొద్దకు వచ్చి వారిని ముట్టి - లెండి, భయపడకుడని చెప్పెను.
7. వారు కన్నులెత్తి చూడగా, యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు.
8. వారు కొండ దిగి వచ్చు చుండగా - మనుష్యకుమారుడు మృతులలో నుండి లేచువరకు ఈ దర్శనము మీరు ఎవరితోను చెప్పకూడని యేసు వారికాజ్ఞాపించెను.
9. అప్పుడాయన శిష్యులు - ఈలాగైతే ఏలీయా ముందుగా రావలెనని శాస్త్రులెందుకు చెప్పుచున్నారని ఆయన నడిగిరి.
10. అందుకాయన - ఏలీయా వచ్చి సమస్తమును చక్కపెట్టునను మాట నిజమే.
11. అయినను ఏలీయా యిదివరకే వచ్చెను.
12. వారతనిని ఎరుగక తమ కిష్టము వచ్చినట్టు అతని యెడల చేసిరి. మనుష్యకుమారుడు కూడ అలాగే వారిచేత శ్రమలు పొందబోవుచున్నాడని మీతో చెప్పుచున్నాననెను.
13. అప్పుడాయన బాప్తిస్మమిచ్చు యోహానునుగూర్చి తమతో చెప్పెనని శిష్యులు గ్రహించిరి।



## 44.కుమారుడైన యేసు

### ధ్యానాంశపు - ప్రశ్నావళి ( మత్తయి 17 : 1 - 13 )

**పరిచయం**: (INTRODUCTION) :- యేసు పరిచర్యలో, ఆయన నిజంగా ఎవరు అనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి శిష్యులు ప్రారంభించి యుండిరి. అది ఎంతోకాలము పట్టలేదు పేతురు "నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువని" ఒప్పకొనెను. ఈ విషయాన్ని యేసు తన శిష్యులకు లోతుగా బయలు పరచెను. ప్రధాన యాజకుల చేతుల్లో యెరూషలేములో మరణించనై యున్నాడనే వాస్తవాన్ని కూడ బయలు పరిచాడు. మరి కొంతసేపటిలో యేసు బంట్రౌతుల చేతికి పట్టబడబోతున్నాడని రూఢిగా ఎరిగి యేసు తన శిష్యులైన పేతురు, యాకోబు మరియు యెహానులను తనతో కూడ పర్వతము పైకి తీసుకొని పోయినప్పడు యేసు ఎవరో మరి ఎక్కువగా శిష్యులు గ్రహించిరి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

యేసు దేవుని కుమారుడు మరియు మనుష్యకుమారుడని గ్రహించుట.
తండ్రియైన దేవునితో యేసుక్రీస్తు యొక్క సంబంధమును అర్థము చేసుకొనుట.
యేసుక్రీస్తు వాగ్దానమైన మెస్సీయ యొక్క నెరవేర్పు అని తెలుసుకొనుట.
పరలోకమునకు, భూలోకమున యేసు ప్రభువని ఎరుగుట.
యేసు తనకు తాను మన కొరకు బయలు పరచుకొన్నాడనే వాస్తవాన్ని గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

యేసును ప్రభువుగా, మన స్వరక్షకునిగా ఆయన యందు విశ్వాసముంచుట.
అనేక సంవత్సరాల ప్రవచన సారమైన మెస్సీయాయే ఈ క్రీస్తు అని నమ్ముట.
యేసు ఎవరో తెలియజేయుటకు చైతన్యపరుచుట.

**కార్యాలు** :(ACTIONS)

నమ్మకముతో జీవించుట ఎందుకనగా యేసు మనలో శక్తి.
యేసు ప్రభువని మరియు ఆయన రాజులకు రాజు అని ఇతరులకు చాటుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

కొలొస్స 2 : 9 - 10 "ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తు నందు నివశించుచున్నది. మరియు మీరును సంపూర్ణులై యున్నారు. ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు** :

మార్కు 9 : 2 - 13, లూకా 9 : 28 - 36
యోహాను 5 : 18, 8 : 42, 10 : 30,
కొలొస్స 2 : 9 - 10, హెబ్రీ 1 : 1-2, ప్రకటన 19 : 11 - 16

**ఈ పాఠమునందలి ప్రశ్నలు :-**

1. ఎందుకు యేసు తనతో కూడ తన శిష్యులను కొండపైకి తీసుకొని వెళ్లాడు ?

   ( మత్తయి 17 : 1 )

   ( యేసు తనను తాను వారికి బయలు పరచుకొనెను. తండ్రియైన దేవుడు కూడ వారితో మాట్లాడెను).

2. యేసు యొక్క రూపాంతరము తనను గూర్చి మనకు తెలియజేయుచున్నది ?

   ( మత్తయి 17 : 2 )

   ( ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశించెను, ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లని వాయెను. యేసు శరీరాకారములో మనుష్యునిగా ఉండినను ఆయన మహిమ శరీరము కలిగిన దేవుని కుమారుడు).

3. యేసులో మోషే ఏలియాలు కనబడి మాట్లాడము ఏ విధమైన సంకేతాన్ని సూచిస్తుంది.

   ( మత్తయి 17 : 3 )

   (పాత నిబంధనకు యేసు జీవితము నేరుగా సముచ్ఛితము చేయబడివుంది పాత నిబంధన ప్రవచనములు యేసును గూర్చి చెప్పబడ్డాయి, శిష్యులు ఘనతను కోరుకొనెను కాని ఈయన నా కుమారుడు, ఈయన మాట వినుడి అని దేవుడు చెప్పెను).

4. ఈ సంఘటన యొక్క సాక్ష్యమును గూర్చి పేతురు ఏమని తలంచెను ?

   ( మత్తయి 17 : 4 )

   ( మనమిక్కడ ఉండుట మంచిది ఆయన చెప్పెను. ఇక్కడ మూడు పర్ణశాలలు కట్టుదమని తలంచెను).

5. ఏ విధంగా తండ్రియైన దేవుడు ఇతరులకు యేసును బయలుపరుచుటకు అభిప్రాయపడెను ?

   ( మత్తయి 17 : 5 )

   ( ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు ఎంతో ఆనందించుచున్నాననెను. ఆయన (యేసు) మాట వినుడని దేవుడు శిష్యులకు సెలవిచ్చెను).

6. ఈ స్వరమునకు అర్థమేమిటోనని శిష్యులు ఎలాగు స్పందించిరి ?

   ( మత్తయి 17 : 6 )

   ( దేవుడు పరిశుద్ధుడు. ఆ స్వరము విని వారు బోర్లపడిరి. ఆ తరువాత వారు చూడగా యేసు తప్ప మరెవ్వరును కనబడలేదు ).

7. వారు ఆ శబ్ధము విని బోర్లపడినప్పుడు, యేసు వారిని ముట్టి భయపడకుడి అని వారితో చెప్పిన మాట యొక్క అర్థమేమిటి ?

   ( మత్తయి 17 : 7 )

   ( దేవుడు పరిశుద్ధుడు, బహు బీకరుడైనప్పటికి కూడా భయపడనవసరము లేదు. వారు తనకు భయపడునట్లు యేసే దానికి కారణమైయున్నాడు కావున భయపడవసరము లేదని శిష్యులతో చెప్పెను).

8. మనుష్య కుమారుడు మృతులలో నుండి లేచువరకు మీరు ఎవ్వరితోను ఈ దర్శనము గూర్చి చెప్పవద్దు అని ఎందుకు యేసు తన శిష్యులతో చెప్పెను ?

   ( మత్తయి 17 : 9 )



   ( మెస్సీయాగా యేసు తనకు బయలు పరచుకోవడానికి అది సమయము కాదు. పునరుత్థానుడైన తరువాత ప్రతిది సంపూర్తి చేయబడుతుంది. మెస్సయాగా తనను బయలు పరుచుకోవడానికి అదియే సరియైన సమయము కనుక ).

9. ఏలియాను గూర్చి శిష్యులు ఏమని ప్రశ్నించిరి ? వారు ఏ విధంగా అర్థం చేసుకొనిరి ?

   ( మత్తయి 17 : 3, 10 )

   ( ఎంతో సులువుగా యేసు ఎవరో వారు గ్రహించుట గమనించగలం )

10. యేసు ఏలియాను గూర్చి ఏమని చెప్పెనని చివరకు శిష్యులు గ్రహించిరి ?

   ( మత్తయి 17 : 3 )

   ( బాప్తిస్మమిచ్చు యోహానని. యోహాను వలె యేసు కూడా బాదింపబడునని చెప్పబడడం వారు వినుటకు (ప్రారంభించిరి).

**చర్చనీయాంశాలు :**

1. పేతురు, యాకోబు మరియు యోహానుల వలె స్నేహితులు గుంపుగా ఉండడము వలన జరిగే కొన్ని ప్రయోజనములు ఏమిటి ?

   ( మత్తయి 17 : 1 )

   ( వారి వారి అనుభవాలను పంచుకొనుటకు చిన్న గుంపులుగా చేరడం అవసరం. ప్రార్ధన సమయములో వారు తెలియపరుచుకొనే విన్నపములు దేవుని యొద్దకు చేరేను, దేవుని వాక్యము వినడములో శిష్యత్వములో బాగంగా విశ్వాసమును వృద్ధి చేసుకొనగలరు ).

2. యేసు ఎవరో శిష్యులు అర్ధం చేసుకోవడానికి ఈ పాటములోని యేసు యొక్క వివరణ ఏమిటి?

   ( మత్తయి 17 :2 ).

   ( దైవత్వమును కలిగి యున్న దేవుని కుమారుడు యేసు, స్తుతి, ఆరాదన మహిమను ఆయన కోరుకొనేవాడు ).

3. యేసు యొక్క ఔన్నత్యమునకు మనము ఎలా స్పందించాలి ?

   ( మత్తయి 17 : 4 )

   ( మనము యేసు యొక్క గొప్పతనాన్ని కాపాడాలి, ఆయన సన్నిధిని గౌరవించడం, ఆయన మాట వినడం ద్వారా. అనగా ఆయన ఆజ్ఞలకు విధేయులవడము ).

4. ఈ కథ నుండి ఇతరులకు యేసును గూర్చి మనము ఏమి చెప్పగలము ?

   ( మత్తయి 17 : 5 )

   ( ప్రవచనాల సారాంశమైన దేవుని కుమారుడు క్రీస్తు అని చెప్పగలం ఆయన దేవుని కుమారుడై యుండి, భక్తి గౌరవాన్ని ఘనతను పొందనర్హుడు. మనుష్యకుమారుడు కూడ, దయా దాక్షిణ్య పూర్ణుడు మన కొరకు మరణించడానికి సమ్మతించిన వాడు యోహాను 1 : 1 - 4, 14, ఫిలిప్పీ 2 : 5 - 11, మొదటి తిమోతి 2 : 5 ).

5. యేసును గూర్చి ఇతర మతాల వారి అభిప్రాయపు వ్యత్యాసమేమిటి ?

   ( ముస్లీమ్‌లు యేసు ఒక్కప్రవక్త అంటున్నారు, యెహోవా సాక్షులు యేసు దేవుని కుమారుడు మాత్రమే గాని దేవుడు కాదు అంటున్నారు).

6. ఏ విధంగా యేసును గూర్చి వినగలము ?

   ( మత్తయి 17 : 5 )

   ( ప్రార్ధన ద్వారా, వాక్య ద్యానము ద్వారా ).

7. దేవుడు పరిశుద్ధుడు అని తలంచినపుడు మనము ఎలాగు స్పందించాలి ?

   ( మత్తయి 17 : 6 - 7 )

8. 'భయపడుకుడి' యేసు తన శిష్యులతో చెప్పిన మాట నుండి మనం ఏమి చేర్చుకొనగలం ?

   ( మత్తయి 17 : 7 )

9. మనకు కొరకు హింసించబడి, చనిపోతానని యేసు చెప్పిన సృష్టమైన వివరణను బట్టి మనము ఏమి నేర్చుకొనగలము ?

   ( మత్తయి 17 : 12, 9 )

10. ముందుగా చెప్పబడిన ప్రవచనాల సారము అనగా మెస్సీయ తనే అనడానికి యేసు ఎలాంటి సూచనలు తెలియ పరుచుకొనెను ?

    ( ఆలోచించుము ).



## 45) పరిశుద్ధాత్మ

**అ.కా 2 : 1 - 8, 11 - 21.**

**అపొస్తులుల కార్యములు 2.**

1. షెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పడు అందరు ఒకచోట కూడియుండిరి.
2. అప్పడు వేగముగా వీచుబలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను.
3. మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ.
4. అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.
5. ఆకారమున ఆకాశము క్రిందనుండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదుల యెరూషలేములో కాపురముండిరి.
6. ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి ప్రతి మనుష్యడు తన తన స్వభాషతో వారు మాటలాడుట వాని కలవరపడిరి.
7. అంతట అందరు విభ్రాంతి నొంది ఆశ్చర్యపడి - ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలములుకారా?
8. మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపుభాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే; ఇదేమి?
11. క్రేతీయులు అరబీయులు మొదలైన మన మందరమును, వీరు మన భాషలతో దేవుని గొప్పకార్యములను వివరించుట వినుచున్నామని చెప్పకొనిరి.
12. అందరు విభ్రాంతినొంది యెటుతోచక యిదేమగునో అని ఒకరితో ఒకడు చెప్పకొనిరి.
13. కొందరైతే - మీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి.
14. అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను - యూదయ మనుష్యులారా యెరుషలేములో కాపురమున్న సమస్త జనులారా. యిది మీకు తెలియుగాక, చెవి యొగ్గి నా మాటలు వినుడి.
15. మీరు ఊహించునట్టు వీరు మత్తులు కారు, ప్రొద్దుబొడిచి జామయిన కాలేదు.
16. యోవేలు ప్రవక్తద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా.
17. ఆంత్యదినములయందు నేను మనుష్యలందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులను మీ కుమార్తెలను ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును మా వృద్ధులు కలలు కందురు.
18. ఆ దినములో నా దాసులమీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.
19. పైన ఆకాశమందు మహత్కార్యములను క్రింద భూమిమీద సూచక క్రియలను రక్తమును అగ్ని పొగ ఆవిరిని కలుగజేసెదను.
20. ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకమునుపు సూర్యుడు చీకటిగాను చంద్రుడు రక్తముగాను మారుదురు.
21. అప్పడు ప్రభువు సమయమును బట్టి ప్రార్ధనచేయు వారందరును రక్షణపొందుదురు అని దేవుడు చెప్పచున్నాడు.

## 45. పరిశుద్ధాత్మ ( అపో॥కా 2 : 1 - 8, 11 - 21)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- యేసు పునరుత్థానుడైన తరువాత పరలోకమునకు ఆరోహణము కాక మునుపు యేసు నలభై దినముల వరకు ఈ భూమిపై తన్ను తాను అగపరుచుకొనెను. ఆ కాలవ్యవదిలో అనేక పర్యాయాలు యేసు తన శిష్యులకు కనబడెను. వారికి తన్ను తాను రూఢీ పరుచుకొని దేవుని రాజ్యమును గూర్చి అనేక విషయాలు బోధించెను. తండ్రీ పరిశుద్ధాత్మ మీ మీద కుమ్మరించు వరకు మీరు యెరుషలేములోనే నిలిచి యుండుడి. ఆ ఆత్మ మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించి మీరేమి చేయవలెనో అది మీకు బోధించునని యేసు తన శిష్యులతో చెప్పెను. ఆ తరువాత ఆయన పరలోకమునకు ఆరోహణమాయెను. ఈ విధంగా ఈ పాఠము ప్రారంభమగుతుంది. పునరుత్థానుడైన యేసు సత్యములో జీవించుచు పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు శిష్యులు యెరూషలేములో నిలిచి యుండిరి. ప్రథమ ఫలాల కోత పండుగ దినమైన పెంతికోస్తు పండుగ దినము అనగా యేసు పునరుత్థానుడైన తరువాత యేబదవ దినము పరిశుద్ధాత్మ వారి మీదికి దిగి వచ్చెను. దేవుని పరిశుద్ధాత్మ వారి మీదికి దిగి వచ్చిన తరువాత వారు శక్తి నొంది దేవుని వాక్యమును ప్రకటించుటకు శిష్యులు ప్రపంచ నలుమూలలచెదిరిపోయిరి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

మన జీవితాల్లో పరిశుద్ధాత్మ యొక్క అర్థం చేసుకొనుట

ప్రభువు నామమును ఒప్పుకొనుట వలన రక్షింపబడుదురని తెలుసుకొనుట.

**తీరు, విధము** : (ATTITUDE)

దేవుని యొక్క ఉద్దేశ్యాలను నెరవేర్చుటకు పరిశుద్ధాత్మ పని చేయునని నమ్ముట.

పాపము నుండి మరులుటకు, శక్తి, రక్షణ మరియు ప్రోత్సాహము కొరకు పరిశుద్ధాత్మ నందు విశ్వాసముంచుట.

మన క్రియలను బట్టి రక్షింపబడలేమని, దేవుని నామమును ఒప్పుకొనుట వలన రక్షింపబడుదమని నమ్మవలెను.

**కార్యాలు** :(ACTIONS)

నమ్మకంగా దేవుని వాక్యమును ప్రకటించుట, మాట్లాడశక్తిని పరిశుద్ధాత్మ అనుగ్రహిస్తుందని తెలుసుకొనవలెను.

ఆకాశము క్రింద నున్న ప్రతి ఒక్కరి యొద్దకు రక్షణ సందేశమును తీసుకొని వెళ్ళాలి.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

మత్తయి 10 : 19 - 20 " వారు మిమ్మును అప్పగించునప్పడు ఏలాగు మాట్లాడుదుము ? ఏమి చెప్పదుము ? అని చింతించకుడి; మీరేమి చెప్పవలెనో అది ఆ గడియలోనే మాకనుగ్రహింపబడును. మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడు వారు మీరు కాదు".



యోహాను 14 : 26 " ఆదరణ కర్త అనగా తండ్రి నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్త మును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకము చేయును".

యోహాను 16 : 13 " అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే ఏమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియ జేయును".

అపో ॥ కా 1 : 8 " అయినను పరిశుద్ధాత్మ మీమీదకి వచ్చునపుడు మీరు శక్తి నొందుదురు గనుక మీరు యెరూషలెములోను యూదయ సమరయ దేశములందతటను భూధింగంతముల వరుకును నాకు సాక్షులై యుందుదరని వారితో చెప్పెను".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు :**

మత్తయి 10 : 17 - 19, లూకా 24 : 49, యోహాను 14 : 15 - 27, 16 : 5 - 15.

అపో ॥ కా 1 : 1 - 8, మొదటి కొరింథీ 6 : 19 - 20, గలతీ 5 : 22 - 23, ఎఫెసీ 5 : 18.

**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. పెంతికోస్తు దినము యొక్క గుర్తు ఏమిటి ?
( అపో ॥ కా 2 : 1 )
( అది ప్రథమ ఫలముల యొక్క కోత పండుగ మరియు విశ్వాసులందరూ కూడుకొని యున్న ఒక స్థలం )
2. పరిశుద్ధాత్మ ఎలాగు దిగి వచ్చునని వివరించబడింది ?
( అపో ॥ కా 2 : 5 )
3. పరిశుద్ధాత్మతో నింపబడినప్పడు ఏమి జరిగింది ?
- ( అపో ॥ కా 2 : 5 )
( ఎఫెస్సీ 5 : 18, మొదటి కొరింథీ 6 : 19 - 20, రోమా 8 : 9 - 11, అపో ॥ కా 4 : 31, గలతీ 5 : 22 - 23 ధ్యానించండి )
4. ఆ దినమందు యెరూషలేములో నాలుకలు విభాగింపబడి మాట్లాడిన అన్యబాషల యొక్క గుర్తు ఏమిటి ?
( అపో ॥ కా 2 : 5 )
5. యూదులకు కలవరము కలిగించిన విషయమేమిటి ?
( అపో ॥ కా 2 : 6 )
6. విశ్వాసులను గురించి యూదులు గమనించిన దేమిటి ?
( అపో ॥ కా 2 : 7 )
7. విశ్వాసులను యూదులు ఎందుకు అపహాస్యము చేసిరి ?
( అపో ॥ కా 2 : 13 )
8. అప్పడు పేతురు వారితో ఏమని చెప్పెను.
( అపో ॥ కా 2 : 14 - 15 )
9. అంత్యదినాల్లో ఆత్మ కుమ్మరింపును గూర్చి యోవేలు ప్రవచించినదేమిటి ?
( అపో ॥ కా 2 : 16 - 17 )
10. పాఠములోని పరిశుద్ధాత్మ కార్యక్రమము ఏమిటి ?
( యోహాను 16 : 7 - 13, హెబ్రి 3 : 15, మొదటి దెస్స 5 : 19 )
11. పరిశుద్ధాత్మ కుమ్మరింప వలన జరిగే యోవేలు ప్రవచన ఫలితమేమిటి ?
( అపో ॥ కా 2 : 21 ).



**ధ్యానాంశపు - ప్రశ్నావళి :-**

1. ఎందుకు పెంతెకోస్తు దినము మనకు బావగర్భితమైన దానమైంది ?
( అపో ॥ కా 2 : 1 )
( పెంతెకోస్తు నూతన నిబందన సంఘమునకు ప్రారంభమై యున్నది అది పరిశుద్ధాత్మ తిరిగి వచ్చిన దినము )
2. విశ్వాసులకు పరిశుద్ధాత్మ ఎలాగు వచ్చునని ఈ పాఠము నుండి మనము ఏమి నేర్చుకొనగలము?
( అపో ॥ కా 2 : 2 - 3 )
( వ్యక్తిగతంగా పరిశుద్ధాత్మ మనలోనికి వచ్చును అది ఆత్మీయ కార్యాలు చేయుటకు తలాంతులను ప్రసాదించును )
3. పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షత ఆయనను గూర్చి మనకు ఏమి బోధించుచున్నది ?
( అపో ॥ కా 2 : 2 - 4 )
( యోహాను 16 : 7 కూడా చదవండి )
4. పరిశుద్ధాత్మ సంచారము వలన ఏయే విదంగా ప్రోత్సాహము దొరుకుతుంది ?
( అపో ॥ కా 2 : 4 )
5. మన జీవితాల ద్వారా పరిశుద్ధాత్మ ఏమి చేయు సామర్థ్యము గలది ?
( అపో ॥ కా 2 : 4 )
6. ఎవరు పరిశుద్ధాత్మను వినియోగించుకోగల సమర్థులు ?
( అపో ॥ కా 2 : 7 )
7. ప్రపంచ వ్యాప్తంగా ప్రకటించుటకు పెంతెకోస్తు దినము మనము ఏమి అనుగ్రహిస్తుంది ?
( అపో ॥ కా 2 : 11, 17 : 21 )
8. విమర్శల మధ్యలో సత్యము తెలుసుకొని దాని యందు నిలకడగా ఎలాగు ఉండగలము ?
( అపో ॥ కా 2 : 14 - 15 )
9. ప్రభువు నామమును ఒప్పకొను వాడు రక్షింపబడుననే వాగ్ధానము మనము ప్రతి ఒక్కరికి ఎలాగు ప్రకటించగలము ?
( అపో ॥ కా 2 : 21 ).

## 46) ఆది 19 : 1 - 26

**ఆది కాండము 19**

1. ఆ సాయంకాలమందు ఆ ఇద్దరు దేవదూతలు సొదొమా చేరుసప్పుటికి లోతు సోదోమా గవిని యొద్ద కూర్చుండి యుండును.
2. లోతు వారిని చూసి వారిని ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారము చేసి 1-నా ప్రభువులారా, దయచేసి మీ దాసుని యింటికి వచ్చి రాత్రి వెళ్లబుచ్చి కాళ్ళు కడుక్కొనిడి, మీరు పెందలకడ లేచి మీ త్రోవను వెళ్లవచ్చిననెను. అందుకువారు అలాగు కాదు. నడి వీధిలో రాత్రి వెళ్ల బుచ్చెదుమని చెప్పిరి.
3. అయినను అతడు మిక్కిలి బలవంతము చేసినప్పుడు వారు అతని తట్టు తిరిగి అతని యింట ప్రవేశించిరి. అతడు వారికి విందు చేసి పొంగలి రొట్టెలు కాల్చగా వారు భోజనము చేసిరి.
4. వారు పండుకొనక ముందు ఆ పట్టణస్థులు అనగా సొదొమ మనుష్యులు, బాలురును వృద్ధులను ప్రజలందరును నలు దిక్కులనుండి కూడివచ్చి ఆ యిల్లు చుట్టువేసి.
5. లోతును పిలిచి ఈ రాత్రి నీ యొద్దకు వచ్చిన మనుష్యులు, ఎక్కడ ? మేము పలికి తీసుకొని వారిని కూడునట్లు అతనితో చెప్పగా.
6. లోతు వెలపల ద్వారము నొద్దనున్న వారి దగ్గరకు వెళ్లి తను వెనుక తలుపు వేసి. అన్నలారా, ఇంత పాతకము కట్టుకొనకుడి.
7. ఇదిగో పురుషుని కూడని ఇద్దరు కుమార్తెలు నాకున్నారు.
8. సెలవైతే వారిని మీ యొద్దకు వెలుపలికి తీసికొని వచ్చెదను. వారిని మీ వయస్సు వచ్చినట్లు చేయుడి.
9. ఈ మనుష్యులు నా యింటి నీడకు వచ్చియున్నారు గనుక వారిని మీరేమి చేయకూడదని చెప్పినప్పుడు వారు నీవు అవతలకు పొమ్మనిరి. మరియు వారు వీడెవడో మనలోనికి పరదేశిగా వచ్చి తీర్పరిగానుండ చూచుచున్నాడు. కాగా వారికంటె నీకు ఎక్కువ కీడు చేసెదమని చెప్పి లోతు అను ఆ మనుష్యుని మీద దొమ్మిగా పడి తలుపు పగులగొట్టుటకు సమీపించిరి.
10. అయితే ఆ మనుష్యులు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమ యొద్దకు తీసుకొని తలుపులు వేసిరి.
11. అప్పుడు వారు పిన్నలు మొదలుకొని పెద్దలవరకు ఆ ఇంటి ద్వారము దగ్గరనున్న వారికి కనుమబ్బు కలుగజేయగా వారు ద్వారము కనుగొనలేక విసికిరి.
12. అప్పుడు ఆ మనుష్యులు లోతుతో ఇక్కడ నీకు మరి యెవరున్నారు నీ అల్లుని నీ కుమారులను నీ కుమార్తెలను నీ ఊరిలో నీకు కలిగిన వారందరిని వెలుపలికి తీసుకొనిరమ్ము.
13. మేము ఈ చోటు నాశనము చేయవచ్చితిని. వారిని గూర్చిన మొర యెహోవా సన్నిధిలో గొప్ప దాయెను గనుక దాని నాశనము చేయుటకు యెహోవా మమ్మును పంపెనని చెప్పగా.
14. లోతు బయటికి వెళ్లి తన కుమార్తెలను పెండ్లాడనై యున్న తన అల్లుల్లతో మాటలాడి లెండి ఈ చోటు వదిలిపెట్టి రండి. యెహోవా ఈ పట్టణము నాశనము చేయబోవుచున్నాడని చెప్పెను. అయితే అతడు తన అల్లుల్లతో మాట అల్లుళ్ల దృష్టికి ఎగతాళి చేయు వారివలెనుండెను.



15. తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును త్వరపెట్టి లెమ్ము. ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండ నీ భార్యను ఇక్కడనున్న నీ యిద్దరు కుమార్తెలను తీసుకొని రమ్మని చెప్పిరి.
16. అతడు తడువు చేసెను. అప్పుడు అతని మీద యెహోవా కనికర పడుట వలన ఆ మనుష్యులు అతని చేతిని అతని భార్యచేతిని అతని యిద్దరు కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసుకొని వచ్చి ఆ ఊరి బయట నుంచిరి.
17. ఆ మాటలు వారిని వెలుపలికి తీసుకొని వచ్చిన తర్వాత ఆయన నీ ప్రాణయును దక్కించుకొనునట్లు పారిపొమ్ము, నీ వెనుక చూడకము. ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించిపోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పగా.
18. ఇదిగో నీ కటాక్షము నీ దాసుని మీద వచ్చినది.
19. నా ప్రాణము రక్షించుట వలన నీ యెడల కనుపరిచిన నీ కృపను ఘనపరిచితివి. నేను ఆ పర్వతమునకు తప్పించుకోలేను. ఈ కీడు నాకు సంబవించి చచ్చిపోవుదునేమో.
20. ఇదిగో పారిపోవుటకు ఈ ఊరు సమీపములో ఉన్నది, అది చిన్నది, నన్నక్కడికి తప్పించుకొని పోనిమ్ము. అది చిన్నదిగదా, నేను బ్రతుకుదునని.
21. ఆయన ఇదిగో నీవు చెప్పిన ఈ ఊరు నాశనము చేయును. ఈ విషయములో నీ మనవి అంగీకరించితిని.
22. నీవు త్వరపడి అక్కడికి తప్పించుకొని పొమ్ము. నీ వక్కడ చెరువర నేనేమియు చేయలేననెను. అందుచేత ఆ ఊరికి సోయరు అని పేరు పెట్టబడెను.
23. లోతు సోయరుకు వచ్చినప్పుడు ఆ దేశమున సూర్యుడు ఉదయించెను.
24. అప్పుడు యెహోవా సొదొమమీదనే గొమొఱ్ఱా మీదను యెహోవా వద్ద నుండి గంధకమును అగ్నిని ఆకాశమునుండి కురిపించి.
25. ఆ పట్టణమును ఆ మైదానమంతటిని ఆ పట్టణములో నివసించినవారినందరిని నేల మొలకలను నాశనము చేసెను.
26. అయితే లోతు భార్య అతను వెనుక నుండి తిరిగి చూసి ఉప్పుస్తంభమాయెను.

## 46. మనుష్యుని స్వభావము ( ఆది 19 : 1 - 26 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- అబ్రహాము మరియు అతని సోదరుని యొక్క కుమారుడు లోతు ఊరు అనే పట్టణము నుండి బయలు దేరి దేవుడు వారికి చూపించిన దేశమునకు వెళ్లెను. బహు ఘోరమైన దుష్టులకు నిలయమైన మైదాన ప్రాంతము లోని సొదొమ గొమొఱ్ఱా పట్టణములో గుడారము వేసుకొని నివాసము ఏర్పరచుకొనెను. సొదొమ గొమొఱ్ఱా వారి పాపము దేవుని కోపాగ్నికి గురై ఆ పట్టణము నాశనము చేయ ఉద్దేశించినట్లుగా దేవుడు తన ప్రణాళికను అబ్రహాముకు తెలియజేసెను. అబ్రహాము తన బంధువులను గూర్చి ఆలోచించి దేవుని దగ్గర విజ్ఞాపన చేయడము ప్రారంభించాడు పది మంది నీతిమంతులు ఉన్నట్లయితే ఆ పట్టణమును కాపాడుతానని. అయితే దురదృష్టవశాత్తు అక్కడ పదిమంది కూడా నీతిమంతులు లేరు దేవుడు ఆ పట్టణాలను నాశనము చేశాడు. ఈ పట్టణాలు మానవుని యొక్క పాపస్వభావాన్ని పాపము పట్ల దేవుని యొక్క తీర్పును బయలు పరుచును. యేసు ఒక్కడే పాపము నుండి విడిపించి శిక్షనుండి తప్పించగలడు.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

మానవస్వభావము పాప పూరితమైనది, ఆలోచనలు, మాట మరియు చేష్టలు కేవలం పాప స్వభావముతో నిండి యున్నావని గ్రహించుట.

పరిశుద్ధుడైన దేవుడు పాపమునకు తీర్పు తీర్చునని జ్ఞాపకముంచుకొనుట.

**తీరు, విధము** : (ATTITUDE)

పాప స్థితి నుండి బయటకు వచ్చుటకు మారుమనస్సు పొందుట.

మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు కృప అవసరమని నమ్ముట.

**కార్యాలు** :(ACTIONS)

త్వరగా పశ్చాత్తాపపడి మరియు పాపముల క్షమాపణ కలుగుటకు అలవాటును అమర్చుకొనుట.

పాపము నుండి వెనుకకు తిరగాలి, మరలా తిరిగి ఎట్టి పరిస్థితిలో పాపము వైపు తిరుగరాదు దేవుని కనికరము వైపే చూడాలి.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

రోమా 3 : 10 "ఇందుకు గూర్చి వ్రాయబడిన దేమనగా నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :

(ఆది 6 : 5, కీర్తన 40 : 1 - 2, 51 : 1 - 13, యెష 64 : 6 - 7, రోమా 3 : 9 - 24, ఎఫెసీ 2 : 1 - 3, కొలొస్స 3 : 5 - 10, 2పేతురు 2 : 4 - 9 )



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. దేవదూతలు సొదొమ సందర్శించినపుడు లోతు గురించి ఏమి గమనించగలము ?
( ఆది 19 : 1 - 3 )
2. వారు పండుకొనక ముందు సొదొమ నలుదిక్కులనుండి మనుష్యులు కూడి వచ్చి ఎందుకు లోతు యొక్క ఇల్లును చుట్టవేసిరి ?
( ఆది 19 : 4 - 5 )
3. ఈ పాపపు అభ్యర్థనకు లోతు యొక్క జవాబు ఏమిటి ?
( ఆది 19 : 6 - 8 )
4. లోతు చెప్పిన దానికి ఆ గుంపుగా వచ్చిన మనుష్యుల యొక్క స్పందన ఏమిటి ?
( ఆది 19 : 9 )
5. ఆ ఇద్దరు దేవదూతల యొక్క స్పందన ఏమిటి ?
( ఆది 19 : 10 - 15 )
6. దేవుని యొక్క ఉగ్రతను గూర్చి చెప్పినపుడు లోతు యొక్క అల్లుల్ల స్పందన ఏమిటి ?
( ఆది 19 : 14 )
7. లోతు తడవు చేసినప్పడు ఆ దేవదూతలు ఏమి చేసిరి ?
( ఆది 19 : 16 )
8. ఎందుచేత దూతలు తన భార్యను, ఇద్దరు కుమార్తెలను తన చేతికి పట్టించి ఆ పట్టణయును దాటి పొమ్మని లోతుకు చెప్పిరి ?
( ఆది 19 : 16 )
9. ఆ దూతలు వారిని వెలుపలికి తీసుకొని వచ్చిన తరువాత లోతుకు ఏమని ఆజ్ఞాపించిరి ?
( ఆది 19 : 17 )
10. ఎందుకు దేవుడు సొదొమ గొమొఱ్ఱా పట్టణాలకు తీర్పు తీర్చెను ?
( ఆది 19 : 13 )
11. లోతు భార్య వెనుకకు తిరిగి చూసినప్పడు ఏమి జరిగింది ?
( ఆది 19 : 26 )

**<u>ధ్యానాంశపు - ప్రశ్నావళి :-</u>**

1. లోతు మరియు అతని కుంటుంబీకులు నివశించుచున్న పట్టణము నుండి నేర్చుకోనవలసిన నీతి ఏమిటి ?

   ( ఆది 19 : 4 - 7 )

2. ఎవరి హృదయాలలో దుష్టత్వము నిండియుండెను ?

   ( ఆది 19 : 4 )

3. క్రైస్తవులుగా ఈ పాపలోకములో జీవించుచున్న మన యొక్క స్పందన ఏమిటి ?

   ( ఆది 19 : 7 )

4. లోతు చేసిన పాపము ఏమిటి ? ఈ పాటమునుండి మనము ఏమి నేర్చుకొనగలం ?

   ( ఆది 19 : 8 )

5. లోతు ఇల్లును చుట్టవేసిన ప్రజలనుండి ఏమి నేర్చుకొనగలం ?

   ( ఆది 19 : 9 )

6. పాపము యొక్క తీవ్రతను గూర్చి ఈ పాఠము నుండి గమనించదగినదేమి ?

   ( ఆది 19 : 11, 24 - 26 )

7. ఇట్టి పాప పూరితమైన వారి మధ్యలో దేవుడు చూపించే కరుణ ఏమిటి ?

   ( ఆది 19 : 12 - 16 )

8. లోతుకు ఇయ్యబడిన లాంటి హెచ్చరిక నీవు ఎలా స్పందించగలవు ?

   ( ఆది 19 : 16, 18 - 23 )



## <u>47. అ.కా 8 : 26 - 40</u>

**<u>అపొస్తలుల కార్యములు 8</u>**

26. ప్రభువు దూత - నీవు లేచి. దక్షిణముగా వెళ్లి యెరూషలేము నుండి గాజాకు పోవు అరణ్య మార్గమును కలసి కొమ్మని ఫిలిప్పతో చెప్పగా అతడు లేచి వెళ్లెను.
27. అప్పడు ఐతియొపీయులు రాణియైన కందాకే క్రింద మంత్రియై ఆమె యొక్క ధనాగారమంతటి మీదనున్న ఐతియొపీయుడైన నంపుసకుడు ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చి యుండెను.
28. అతడు తిరిగి వెళ్ళుచు, తన రథము మీద కూర్చుండి ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండెను.
29. అప్పడు ఆత్మ ఫిలిప్పతో - నీవు ఆ రథము దగ్గరకు పోయి దానిని కలిసికొనుమని చెప్పెను!
30. ఫిలిప్ప దగ్గరకు పరుగెత్తికొని పోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా విని - నీవు చదువునది గ్రహించుచున్నావా ? అని అడుగగా !
31. అతడు ఎవడైనను నాకు త్రోవ చూపకుంటే ఏలాగు గ్రహింపగలనని చెప్పి, రథమెక్కి తనతో కూర్చుండమని ఫిలిప్పను వేడుకొనెను.
32. అతడు లేఖనమందు చదువుచున్న బాగమేదనగా - ఆయన గొఱ్ఱెవలె వధకు తేబడెను బొచ్చు కత్తిరించు వాని యెదుట గొఱ్ఱెపిల్ల ఏలాగు మౌనముగా ఉండునో ఆలాగే ఆయన నోరు తెరవకుండెను.
33. ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయ విమర్శదొరకక పోయెను ఆయన సంతానమును ఎవరు వివరింతురు ? ఆయన జీవము భూమి మీద నుండి తీసి వేయబడినది.
34. అప్పడు నపుంసకుడు - ప్రవక్త యెవనిని గూర్చి యీలాగు చెప్పచున్నాడు ? తనూ గూర్చియా, వేరొకని గూర్చియా ? దయ చేసి నాకు తెలుపుమని ఫిలిప్పనడిగెను.
35. అందుకు ఫిలిప్ప నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను.
36. వారు త్రోవలలో వెళ్ళుచుండ నీళ్ళున్న యొక చోటకి వచ్చినపుడు నపుంసకుడు - ఇదిగో నీళ్ళు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను !
37. ఫిలిప్ప - నీవు పూర్ణహృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు - యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసంచుచున్నానని యుత్తరమిచ్చెను.
38. ఫిలిప్ప - నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి అంతట ఫిలిప్ప అతనికి బాప్తిస్మమిచ్చెను.
39. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినప్పడు ప్రభువు ఆత్మఫిలిప్పను కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెను. అతడు ఫిలిప్పను మరి యెన్నడును చూడలేదు.
40. అయితే ఫిలిప్ప ఆజోతులో కనబడెను అక్కడ నుండి కైసరయ వచ్చు వరకు అతడు పట్టణములన్నిటిలో సంచరించుచు సువార్త ప్రకటించుచు వచ్చెను.

## 47. దేవుని వాక్యపు శక్తి ( ఆది 8 : 26 - 40 )

### ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస సంభవించును. ఆ సమయము విశ్వాసులు యూదయ సమరయ ప్రాంతములకు చెదిరిపోయిరి. అపోస్థలుల వలన సంఘ అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన వారిలో ఫిలిప్ప ఒకడు ( అపో ॥ కా 6 : 5 ). ఫిలిప్ప సమరయలో క్రీస్తును ప్రకటించెను. యెరుషలేముకు 60 మైళ్లదూరములో గల గాజాకు క్రీస్తును గూర్చి ప్రకటించుటకు కొని పోబడెను. యేసును గూర్చిన సువార్త ఐతిఫీయుడైన నపుంసకుని మార్పునకు నాంది యాయెను.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దేవుడు తన వాక్యము ద్వారా ప్రతి ఒక్కరి హృదయాలతో మాట్లాడి మార్చగల శక్తిగలది దేవుని వాక్యము అని గ్రహించాలి.

ప్రతి హృదయాన్ని దేవుని వైపు త్రిప్పగల సమర్ధత గలది దేవుని వాక్యము అని అర్ధం చేసుకొనుట.

**తీరు, విధము** : (ATTITUDE)

దేవుని వాక్యము తన ప్రజలకు శక్తినిచ్చి నడిపించునని నమ్ముట.

దేవుని ఆత్మ యెక్క నడిపింపునందు విశ్వాసముంచుట.

**కార్యాలు** :(ACTIONS)

దేవుని వాక్యమందలి జ్ఞానమును అర్ధమును వెతుకుట దానియందు మనస్సు లగ్నము చేయుట.

పరిశుద్ధాత్మ నాయకత్వమునకు విదేయులగుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

యెషయా 55 : 10,11 " వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో అలాగే నా నోట నుండి వచ్చు వచనము ఉండును, నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును".

హెబ్రి 4 : 12 " ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను, కీళ్లను మూలుగును విభజించనంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు :**

కీర్తనలు 19 : 7 - 11, 119 : 9 - 16, యెష 55 : 6 - 13

మత్తయి 4 : 4, రోమా 1 : 16, హెబ్రీ 4 : 12



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. ప్రభువు దూత ఎందుచేత ఫిలిప్పతో మాట్లాడి పరిచర్యకు పంపెను ?
   ( అపో ॥ కా 8 : 26 )
2. ఈ అవకాశమును ఫిలిప్ప యొక్క స్పందన ఏమిటి ?
   ( అపో ॥ కా 8 : 27 )
3. ఐతియోపీయుడైన నపుంశకుని యొక్క ఉద్యోగం ఏమిటి ?
   ( అపో ॥ కా 8 : 27 )
4. ఆ నపుంసకుడు యెరూషలేమునకు దేవుని ఆరాధించుటకు వెళ్ళి తిరిగి వచ్చే సమయములో రథము మీద కూర్చుండి యెషయా గ్రంధాన్ని చదవడములోని ఆంతర్యమేమిటి ?
   ( అపో ॥ కా 8 : 27 - 30 )
5. నపుంసకుడు యెషయా గ్రంథమును చదువుచుండగా జరిగినదేమిటి ?
   ( అపో ॥ కా 8 : 30 )
6. నపుంసకుడు తాను చదువుచున్న యెషయ గ్రంథములోని లేఖన బాగమునుండి అర్ధము చేసుకొన్నదేమిటి ?
   ( అపో ॥ కా 8 : 30 - 31 )
7. ఆ నపుంసకుని ప్రశ్నకు ఫిలిప్ప ఎలాగు జవాబిచ్చెను ?
   ( అపో ॥ కా 8 : 35 )
8. క్రీస్తు సువార్త వినినప్పుడు ఆ వాక్యము అతనిలో పని చేయడము ప్రారంభించగా అతనిలో కలిగిన కోరిక ఏమిటి ?
   ( అపో ॥ కా 8 : 38 - 39 )
9. దేవుని ఆత్మ ఎందుకు ఫిలిప్పను ఆ జోతునకు కొనిపోయెను ?
   ( అపో ॥ కా 8 : 40 )

**చర్చనీయాంశాలు:**

1. మన జీవితాలను ఎలాగు ముందుకు నడిపించుకొనగలము ?
   ( అపో ॥ కా 8 : 26 )
   ( ప్రభువు తన ద్వారా తన వాక్యము వలననడిపించును)
2. ఏదైనా చేయమని ప్రభువు ప్రేరేపించనపుడు మనము ఎలా స్పందించాలి ?
   ( అపో ॥ కా 8 : 27, 29 - 30 )
   ( విధేయతతో స్పందించాలి )
3. ఎలాగు మనము దేవుని వాక్యములో సంబందము కలిగి యుండగలము ?
   ( అపో ॥ కా 8 : 30 -31 )
4. దేవుని వాక్యమును చదువుచున్నప్పడు ఏదైనా అర్ధం కాకపోతే ఏమి చేయాలి ?
   ( అపో ॥ కా 8 : 31 )
5. తన చుట్టూ చేరిన ప్రజలతో ఫిలిప్ప క్రీస్తు సువార్త ప్రకటించిన విదము నుండి మనము ఏమి నేర్చుకొనగలము ?
   ( అపో ॥ కా 8 : 35 )
6. ఏ యె విదంగా మన జీవితాలలో దేవుని వాక్యము ప్రభావితము చేస్తుంది ?
   ( అపో ॥ కా 8 : 35 - 38 ) ( హెబ్రి 4 : 12 చూడండి )
7. నపుంసకునికి ఎందుచేత బాప్తిస్మము తీసుకోవాలనే ఆశ కలిగింది ?
   ( అపో ॥ కా 8 : 36 )
   (యేసును గూర్చి ఫిలిప్ప ప్రకటిస్తున్నప్పడు యేసు తన జీవితము లోకి రావలెనని కోరిక పుట్టినందున)
8. ఏ విదంగా దేవుని వాక్యము మన జీవితాలలో మార్పును కలుగజేయును ?
   ( అపో ॥ కా 8 : 39 )
9. మన సాక్ష్యమును ఇతరులకు అంతము వరకు ఇవ్వవలెనా ?
   ( అపో ॥ కా 8 : 40 )
10. ఎవరు దేవుని సువార్త సందేశము విన అవసరత కలిగి యున్నారు ?
    ( అపో ॥ కా 8 : 40 ) ( ప్రజలందరు)
11. ఈ పాఠమునుండి దేవుని గురించి, ఫిలిప్ప గురించి, నపుంసకుని గురించి, దేవుని వాక్యమును గురించి మనము నేర్చుకొనునదేమిటి ?



## 48.నిర్గమ కాండము 20 . 1-17

1. దేవుడు ఈ ఆజ్ఞలన్నియు వివరించి చెప్పెను.
2. నీ దేవుడనైన యెహోవాను నేనే, నేనే దాసుల గృహమైన ఐగుప్త దేశములో నుండి నిన్ను వెలుపలికి రప్పించితిని.
3. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
4. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.
5. ఏలయనగా నీ దేవుడనైనా యెహోవానగు నేను రోషము గల దేవుడను నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదకి రప్పించుచు.
6. నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యి తరముల వరకు కరుణించు వాడనై యున్నాను.
7. నీ దేవుడైన యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్ధోషిగా ఎంచడు.
8. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము.
9. ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను.
10. ఏడవ దినము నీ దేవుడైన యెహోవా కు విశ్రాంతి దినము దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను, నీ దాసియైనను, నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు.
11. ఆరు దినములలో యెహోవా ఆకాశమును, భూమియు, సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, ఏడవ దినమున విశ్రమించెను, అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను.
12. నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతువగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము.
13. నరహత్య చేయకూడదు.
14. వ్యభిచరింపకూడదు.
15. దొంగిలించ కూడదు.
16. నీ పొరుగు వాని మీద అబద్ధ సాక్ష్యము పలుక కూడదు.

## 48.లూకా 18 : 18 - 27 మరియు నిర్గమ 20 : 1 - 17

**లూకా 18**

18. ఒక అధికారి ఆయనను చూచి - సద్బోధకుడా. నిత్య జీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయన నడిగెను.
19. అందుకు యేసు - నేను సత్పురుషుడనని యేల చెప్పచున్నావు. దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు.
20. వ్యభిచరింప వద్దు, నరహత్యచేయవద్దు, దొంగిలించవద్దు, అబద్ధసాక్ష్యము పలుకవద్దు, నీ తల్లి దండ్రులను సన్మానింపుమను ఆజ్ఞలను ఎరుగుదువు గదా అని అతినితో చెప్పెను.
21. అందుకతడు - బాల్యమునుండి వీటన్నింటిని అనుసరించుచునే యున్నాననెను !
22. యేసు విని - నీకింక ఒకటి కొదువగా నున్నది. నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము అప్పడు పరలోకమందు నీకు ధనము కలుగును, నీవు వచ్చి నన్ను వెంబడింపుమని అతనితో చెప్పెను.
23. అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటలు విని మిక్కిలి వ్యసనపడగా !
24. యేసు అతని చూచి ఆస్తి గలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము.
25. ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుట కంటె సూది బెజ్జములో గుండా దూరుట సులభమని చెప్పను.
26. ఇది వినిన వారు - అలాగైతే ఎవడు రక్షణ పొందగలడని అడుగగా !
27. ఆయన - మనుష్యులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యములని చెప్పెను.



## 48. దేవుని ధర్మశాస్త్రము లూకా 18 : 18 - 27

## ద్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- మానవుడు నిరంతరము మంచి తనము ఎలా పొందాలని వెతుకుచున్నాడు ఎందుకనగా దేవుని ధర్మశాస్త్రము మానవ హృదయ మందు వ్రాయబడియున్నది. వ్యక్తిగత యోగ్యత వలన నీతి మత్త్వమును పొందుటకు నిరంతరము ఆ దేవుని ధర్మశాస్త్రము హృదయము లోపల కదిలిక కలుగజేయుచున్నది. చాలా మంది వారి సొంత బలము సరిపోతుంది మంచిగా ఉండడానికి అని ప్రయత్నించుచున్నారు. ఎలాగైనప్పటి పాపమును చూసుకోవడానికి మరియు నీతి కొరకు ధర్మశాస్త్రమనే అద్దాన్ని దేవుడు అనుగ్రహించాడు. ఆ ధర్మశాస్త్రము పాపమునుండి మరల్చి క్రీస్తు యొద్దకు నడిపించడానికి దోహదపడుతుంది. ధర్మశాస్త్రమును అనుసరించవలసినది పోయి, ధర్మశాస్త్రము పగులగొట్టి దేవుని శిక్షకు గురైరి. ధర్మశాస్త్రములో దేవుడు తన ప్రజలకు మోషే ద్వారా ఇచ్చిన పది ఆజ్ఞలను కనుగొనగలము. ధర్మశాస్త్రము దేవుని యొక్క గుణమును ఆయన యొక్క పరిపూర్ణతను ప్రత్యక్షతను ప్రత్యక్షపరిచింది. దేవుని వాక్యము ధర్మశాస్త్రమును గురించి మనలను దోషులుగా ఎత్తి చూపుతుంది.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దేవుని యొక్క పరిశుద్ధ దర్మశాస్త్రమును బట్టి పడిపోయామని గ్రహించుట.
మనము ఎలా జీవించాలో దేవుని వాక్యము స్పష్టంగా చెప్తున్నదని అర్థము చేసుకొనుట.
యేసును కలుసుకోవడానికి ధర్మశాస్త్రము యొక్క పరిపూర్ణత అవసరమని గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

దేవునికి మరియు ధర్మశాస్త్రమునకు విధేయులగుట.
ధర్మశాస్త్రమును బట్టి పరిపూర్ణులము కాలేమని, యేసుక్రీస్తు వలన మాత్రమేనని నమ్ముట.

**కార్యాలు** :(ACTIONS)

దేవుని పరిపూర్ణతలో ఎదుగు నిమిత్తము మనము పాపములమని పాపక్షమాపణ నిమిత్తము ధర్మశాస్త్రమునకు విదేయులగుట.
యేసు క్రీస్తు రక్తము చేత కడుగబడి బలము పొందుటకు విశ్వాసము వలన జీవించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

రోమా 7 : 7 - 8 " కాబట్టి యేమందుము ? ధర్మశాస్త్రము పాపమాయెను ? అట్లనరాదు. ధర్మశాస్త్రము వలననే గాని పాపమనగా ఎట్టిది నాకు తెలియక పోవును. ఆశింప వద్దని ధర్మశాస్త్రముచెప్పిన యెడల దురాశయన ఎట్టిదో నాకు తెలియక పోవును. అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసుకొని సకల విధములైన దురాశలను నా యందు పుట్టించెను. ధర్మశాస్త్రము లేనపుడు పాపము మృతము " యాకోబు 2 : 10 - 11. " ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాదియగును. వ్యభిచరింపవద్దని చెప్పిన వాడు నరహత్య చేయవద్ధనియు చెప్పెను గనుక నీవు వ్యభిచరింపక పోయినను నరమత్య చేసిన యెడల ధర్మశాస్త్ర విషయములో అపరాధివైతివి".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు :**

ద్వితి 5 : 6 - 21, మత్తయి 5 : 17 - 30, రోమా 2 : 14 - 15, 7 : 7 - 8
హెబ్రి 10 : 1 - 10, యాకోబు 2 : 10 - 11.

**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. యేసును సద్భోదకుడా అని ఎందుకు అధికారులు సంబోధించారు ?
   ( లూకా 18 : 18 )
2. అధకారుని ప్రశ్న యేసును గూర్చి బయలు పరిచిన దేమిటి ?
   ( లూకా 18 : 18 )
3. అధికారి యేసును సద్భోదకుడా అని సంబోదించినపుడు యేసు ఎలా స్పందించాడు ?
   ( లూకా 18 : 19 )
4. యేసు వ్యక్త పరిచిన దేవుని యొక్క 5 ఆజ్ఞలు గురించి అధికారి యొక్క చెడ్డ నమ్మకం ఏమిటి?
   ( లూకా 18 : 21 )
   ( యాకోబు 2 ం 8 - 11, మొదటి యొహాను 1 : 8, గలతీ 2 : 15 - 16 )
5. ఐదు ఆజ్ఞలు విన్న తరువాత ఆ అధికారి తన పాపమును ఎలా బయట పెట్టాడు ?
   ( లూకా 18 : 20 - 21 )
   ( ఆయన నేత్రాలకు తనలో నీతి కదని తెలుసుకొన్నాడు ).
6. ధనవంతుడైన అధికారి లోపాన్ని యేసు ఎలా బయట పెట్టాడు ?
   ( లూకా 18 : 22 ) ( లూకా 10 : 27, రోమా 3 : 20 )
7. ఎందుకు ఆ దనవంతుడైన అధికారి యేసు చెప్పిన దానికి ముఖము చిన్నబుచ్చుకొని వెళ్ళాడు ?
   ( లూకా 18 : 23 ).
8. అలాగైతే ఎవడు రక్షింపబడునని జనసమూహము అడిగిన ప్రశ్నకు యేసు ఎలా జవాబిచ్చాడు ?
   ( లూకా 18 : 27 ).
9. ఎందువలన ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట కష్టము ?
   ( లూకా 18 : 24 )
10. పది ఆజ్ఞల యొక్క ఉద్దేశ్యము ఏమిటి ?
    ( నిర్గమ 20 : 1 )
11. దేవునితో మన యొక్క సంబందాన్ని గూర్చి మొదటి మూడు ఆజ్ఞలు బోధించుచున్నది ఏమిటి ?
    ( నిర్గమ 20 : 3 - 11 )
12. ఇతరులతో మన యొక్క సంబందాన్ని గూర్చి తరువాత 7 ఆజ్ఞలు బోధించుచున్నది ఏమిటి ?
    ( నిర్గమ 20 : 12 - 17 )
13. మనము దేవుని ధర్మశాస్త్రమునకు విధేయులైనప్పడు నిరర్ధకము అయ్యేదెవరు ?
    ( నిర్గమ 20 : 3 - 17 )
14. ఆజ్ఞలను గైకొనడమనగా అర్ధమేమిటి ?
15. ధర్మశాస్త్రము వినవలసినదెవరు ? సువార్త వినవలసినదెవరు ?



**చర్చనీయాంశాలు :**

1. మన చుట్టూ ఉన్న వారి నుండి మంచిగా కనబడుటకు పొందే హోదాలు బిరుదులు మన జీవితములో ఎలా ప్రభావితము చూపుతాయి ?
   ( లూకా 18 : 18 )
2. మంచిగా ఉండడానికి మనము తప్పక అర్దము చేసుకొనవలసిన దేమిటి ?
   ( లూకా 18 : 19 )
3. "నేను తప్పక ఏమి చేయవలెను" అనే ప్రశ్నకు మనము తప్పక ఎలా అర్ధం చేసుకోవాలి ?
   ( లూకా 18 : 27 )
4. తరుచుగా పాపపూరితమైన జవాబుకు ధర్మశాస్త్రము నుండి మనము ఎదుర్కొనేదేమిటి ?
   ( లూకా 18 : 20 - 21 )
5. దేవుని యొక్క కట్టడ ప్రకారము మంచి జీవితము జీవించుచు ధర్మశాస్త్రమంతయు గైకొనుచున్నప్పటికి కూడా ఇంకా మనలో సత్యమును కనుగొనడానికి యేసుక్రీస్తు ఎలాగు వివరణము ఇస్తాడు ?
   ( లూకా 18 : 22 )
6. ధర్మశాస్త్రము వలన మన మీద నేరము మోపబడినపుడు మన తీరు ఏమిటి ?
   ( లూకా 18 : 22 )
7. నన్ను వెంబడించుమని యేసు పిలిచినపుడు మన స్పందన ఎలాగుండాలి ?
8. ధర్మశాస్త్రమును గైకొను చున్నచు రక్షింపబడకపోతే, మరి ఎలాగు మనము రక్షింపబడుదుము ?
   ( లూకా 18 : 27 ) ( మత్తయి 19 : 26 )
9. ధర్మశాస్త్రము గ్రంధకర్త దేవుడు కనుక ఆయన ధర్మశాస్త్రమునకు మనము ఎలా స్పందించాలి ?
   ( నిర్గమ 20 : 1 )
10. ఎందుకు దేవుడు పది ఆజ్ఞలను మనకిచ్చాడు ?
    ( నిర్గమ 20 : 1 )
11. ఎందుకు మనము దేవుని ధర్మశాస్త్రమునకు విధేయులము అవ్వాలి ?
    ( నిర్గమ 20 : 3 - 17 )
12. ఈ ఆజ్ఞలను మనము ఎలాగైకొనాలి ?

## 49. యోహాను సువార్త 3 : 1 - 21.

**యోహాను 3**

1. యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యుడొకడుండెను.
2. అతడు రాత్రియందు ఆయన యొద్దకు వచ్చి - బోధకుడా, నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోదకుడవని మేమెరుగుదుము, దేవుడతనికి తోడైయుండేనే గాని నీవు చేయుచున్న సూచన క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను.
3. అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పచున్నాననెను.
4. నీ కోదేము - ముసలి వాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు ? రెండవ మారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా !
5. యేసు ఇట్లనెను - ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేవింప లేడని నీతో నిశ్చయముగా చెప్పచున్నాను.
6. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది.
7. మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు
8. గాలి తన కిష్టమైన చోటను విసరును, నీవు దాని శబ్దము విందువే గాని అది యెక్కడ నుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును అలాగే యున్నాడనెను.
9. అందుకు నీకొదేము - ఈ సంగుతులేలాగు సాధ్యములని ఆయనను అడుగగా.
10. యేసు ఇట్లనెను - నీవు ఇశ్రాయేలుకు బోధకుడవై యుండి వీటిని ఎరుగవా ?
11. మేము ఎరిగిన సంగతియే చెప్పచున్నాము, చూచిన దానికే సాక్షమిచ్చుచున్నాము మా సాక్ష్యము మీ రంగీకరింపరని నీతో నిశ్చయముగా చెప్పచున్నాను.
12. భూ సంబంధమైన సంగతులు నేను మీతో చెప్పితే మీరు నమ్మకున్నప్పడు పరలోక సంబందమైనవి మీతో చెప్పిన యెడల ఏలాగు నమ్ముదురు ?
13. మరియు పరలోకము నుండి దిగివచ్చేనవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడు.
14. అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తనో, అలాగే విశ్వసించు
15. ఆలాగే విశ్వాసించు ప్రతివాగును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము.పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను.
16. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.
17. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.



18. ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు. విశ్వాసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానిని ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను.
19. ఆ తీర్పు ఇదే, వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి.
20. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్టక్రియలుగా కనబడకుండునట్లు వెలుగు నా వద్దకు రాడు.
21. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగు నా వద్దకు వచ్చును.

## 49. సువార్తగా దేవుని వాక్యము ( యోహాను 3 : 1 - 21 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- పరిసయ్యులు దేవుని ధర్మశాస్త్రమును చదివిన వారు. వారు ధర్మశాస్త్ర మును చదివిన వారు ధర్మశాస్త్రమునందు వ్రాయబడిన ప్రతి వివరమును బాగుగా ఎరిగిన వారు మరియు అందలి విషయాలను జ్ఞాపకముంచుకొనుటకు పరిశీలనలో బాగంగా ఎక్కువ సమయమును హెచ్చించేవారు. ధర్మశాస్త్రమును ఎంతో బాగా అనుసరిస్తామనే నమ్మకం గలవారు వారు. మేము ధర్మశాస్త్రమునకు పరిపూర్ణంగా విదేయులము అవుచున్నమనే తలంపుగలవారు వారు. ఎలాగైనప్పటికి వారు ధర్మశాస్త్రమునకు విదేయులవుచున్నామని సువార్తను, యేసు సువార్తను జారవిడిచినవారు. ఒక పరిసయ్యుడున్నాడు అతని పేరు నికోదేము రాత్రి సమయమందు యేసును దర్శించడానికి వచ్చాడు.దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగ ఆయన యందు విశ్వాసముంచు వాడు ఎవ్వడును నశింపక నిత్యజీతము పొందునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని ఈ లోకమునకు పంపెనని యేసు అతనికి వివరించి చెప్పెను. ఇది బహుమానమై యున్నది ఎందుకనగా వారు ధర్మమును అనుసరించలేదు కాబట్టి యేసు మన కొరకు పంపబడెను.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దేవుడు తన కుమారుని ద్వారా పరలోకమునకు అనగా నిత్యజీబము పొందుటకు మార్గమును సిద్ధపరచెనని అర్ధము చేసుకొనుట.

ఆ రక్షణ సంపాదించుటకు మనము ఏమి చెల్లించనవసరము లేదని గుర్తించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

ధర్మశాస్త్రమును సంపూర్తిగా నెరవేర్చిన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట

యేసుక్రీస్తు నందు కలిగి యున్న నిరీక్షణను బట్టి ఆనందించుట.

**కార్యాలు** :(ACTIONS)

ప్రభువును ప్రేమించాలి, అనేకులు ఆ ప్రేమను అనుభవించేటట్లు చేయుట.

ధర్మశాస్త్రమునకు విధేయులవడము వలన రక్షింపబడుదుమని ఎంచక యేసుక్రీస్తు వాగ్ధానమైన సువార్త యందలి విశ్వాసము వలన జీవించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

2 కొరిందీ 5 : 21 " ఎందుకనగా మన మాయనందు దేవుని నీతి యగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు :**

సంఖ్యా 21 : 4 - 9, యెష 61 : 1, రోమా 5 : 8 - 9, మొదటి కొరిందీ 5 : 9 - 11, 15: 1- 6, 2కొరిందీ 5 : 17 - 21, ఎఫెసీ 2 : 1 - 10, కొలొస్స 1 : 13 - 14, 2 : 13 - 14, 2 : 13 - 14, హెబ్రి 10 : 1-10.



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. యూదుల సన్‌హెడ్రిన్ సభ అధికారి అయిన నికోదేము యేసు దగ్గరకు రావడములోని అర్ధమేమిటి?
   (యోహాను 3 : 2 )
2. నికోదేము యేసును గూర్చి ఏమి గుర్తించెను ?
   ( యోహాను 3 : 2 )
3. దేవుని రాజ్యము యొక్క గుర్తులు మరియు మహత్కార్యముల యొక్క అంశము నుండి యేసు తన సంభాషణను మొదలు పెట్టెను ?
   ( యోహాను 3 :3 )
4. క్రొత్తగా జన్మించవలెనని యేసు చెప్పిన దానికి నికొదేము ఎందుకు స్పందన చూపాడు ?
   ( యోహాను 3 : 4 )
5. ఏ విధంగా నికోదేమును యేసు దేవుని రాజ్యము గూర్చిన విషయములోనికి తిరిగి తెచ్చెను ?
   ( యోహాను 3 : 5 - 6 )
6. " ఇది ఎలా సాద్యము " అని నికోదెము అడిగిన ప్రశ్నలు ఏమి ఇమిడి యున్నది ?
   ( యోహాను 3 : 9 )
7. పరలోకము పొందుటకు మార్గములో భాగంగా యేసు ఎందుకు మోషే ఇత్తడి స్థంభముపై సర్పము ఎత్తబడననే విషయాన్ని ప్రస్తావన చేశాడు ?
   ( యోహాను 3 : 14 - 16 ) ( సంఖ్యా 21 : 4 - 9 )
8. ఎందుకు దేవుడు తన అద్వితీయ కుమారుని ఈ లోకమునకు పంపెను ?
   ( యోహాను 3 : 16 - 17 )
9. దేవుడు లోకమును ఎంతో ప్రేమించినప్పటికి కొంతమంది ఎందుకు శిక్షకు గురగుచున్నారు ?
   ( యొహాను 3 : 18 - 19 )
10. దేవుని అద్వితీయ కుమారుని ప్రేమించవలసిన దాని బదులు ప్రజలు ఏమి ఎన్నుకొనుచున్నారు?
   ( యోహాను 3 : 19 ) ( వారు చీకటిని ప్రేమించుచున్నారు )
11. సత్యము వలన జీవించు మనుష్యుడు ఎందుకు వెలుగులోనికి రావలెను ?
   ( యోహాను 3 : 21 )

**చర్చనీయాంశాలు:**

1. దేవుని రాజ్యమును ఎలా చూడగలము ?

( యొహోను 3 : 3 - 6 )

2. ఆత్మీయంగా తిరిగి జన్మించడం ఏమి చూచిస్తుంది ?

( యోహోను 3 : 5 - 6 )

3. దేవుని ఆత్మవలన తిరిగి జన్మించాలనే సువార్త వినినప్పడు ప్రజలు ఎలా స్పందిస్తారు ?

( యోహోను 3 : 4 )

4. యేసుకు స్పందించగలిగినప్పడు తిరిగి జన్మించుటకు పిలువబడవలెనా ?

( యోహోను 3 : 6 )

5. దేవుని కుమారుని యొక్క నామమును నమ్ముట యే నిత్యజీతమును పొందుటకు ఏకైక మార్గమని గ్రహించినపుడు మనము ఎలా స్పందించగలము ?

( యోహోను 3 : 14 - 16 ).

6. మన కొరకే దేవుని అద్వితీయ కుమారుడు పంపబడెనని గ్రహించినపుడు, ఆయనకు మన ప్రాముఖ్యతను గురించి ఏమి నేర్చుకోవచ్చు ?

( యోహ్యాను 3 : 16 )

( ఆయన మనలను ఎంతో ప్రేమించినట్లుగా దేవుడు చూపించెను. అప్పటి నుండి ఆయన మనకిచ్చునట్లు సమస్తము ఆయనకనుగ్రహింపబడెనని అది మనక అవసరమైన చాలా ప్రాముఖ్యమైన విషయమని నేర్చుకొనగలము ).

7. మానవ జాతి కొరకు దేవుని కోరిక ఏమిటి ?

( యోహోను 3 : 17 )

8. చీకటిలో నడుచుచున్న ప్రజలకు అనగా మానవ జాతికి దేవుని యొక్క గొప్ప ప్రేమ ఎలాగు విస్తరింపబడింది ?

( యోహోను 3 : 17 - 21 )

9. మనము చేసినదానికి పొగడ్తను పొందుకొన్నప్పడు మన యొక్క వైఖరి ఏమిటి ?

( యోమాను 3 : 2 )

( అది మన శక్తి వలన జరిగినదికాదు దేవుని మహిమార్ధమై ప్రభువు కృప వలన జరిగినది ఎంచి మనకు లభించిన ఆ కీర్తిని దేవునికి బదిలీ చేయాలి ).



## 50. రక్షణ

**అ.కా. 16 : 23 - 34 .**

**అపొస్తలుల కార్యములు 16**

23. వారు చాలా దెబ్బలు కొట్టి వారిని చెరసాలలోవేసి బద్రముగా కనిపెట్టవవలెనని చెరసాల నాయకుని ఆజ్ఞాపించిరి.
24. అతడు అట్టి ఆజ్ఞను పొంది వారిని లోపలి చెరసాలలోనికి త్రోసి, వారి కాళ్ళకు బొండ వేసి బిగించెను.
25. అయితే మధ్యరాత్రి వేళ పౌలును సీలయు దేవునికి ప్రార్దించుచు కీర్తనలు పాడుచునుండిరి; ఖైదీలు వినుచుండిరి.
26. అప్పడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగెను, చెరసాల పునాదులు అదరెను, వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను, అందరి బంధకములు ఊడెను.
27. అంతలో చెరసాల నాయకుడు మేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచియుండుట చూచి, ఖైదీలు పారిపోయిరనుకొని, కత్తిదూసి, తన్ను - తాను చంపుకొనబోయెను.
28. అప్పడు పౌలు - నీవు ఏ హానియు చేసికొనవద్దు; మేమందరము ఇక్కడనే యున్నామని బిగ్గరగా చెప్పెను.
29. అతడు దీపము తెమ్మని చెప్పి లోపలికి వచ్చి వణుకుచు పౌలుకును సీలకును సాగిలపడి
30. వారిని వెలుపలికి తీసికొని వచ్చి - అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెననెను.
31. అందుకు వారు - ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పడు నీవును నీ యింటి వారును రక్షణ పొందుదురని చెప్పి,
32. అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి.
33. రాత్రి ఆగడియలోనే అతడు వారిని తీసికొనివచ్చి, వారి గాయములు కడిగెను, వెంటనే అతడును అతని ఇంటివారందురును బాప్తిస్మము పొందిరి.
34. మరియు అతడు వారిని ఇంటికి తోడుకొని వచ్చి బోజనము పెట్టి, దేవుని యందు విశ్వాసముంచిన వాడై. తన ఇంటివారందరితో కూడ ఆనందించెను.

## 50. రక్షణ ( అపో ॥ కా 16 : 23 - 34 )

### ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- పౌలు మరియు సీల వారి యొక్క సువార్త దండయాత్రలో కొన్ని పట్టణాలలో ఆగి ప్రభువు నందు విశ్వాసముంచిన వారికి యేసుక్రీస్తు సువార్త అనగా రక్షణ సువార్తను ప్రకటించిరి. అనేక మంది విశ్వసించిన వారు ఉన్నప్పటికి, మరికొందరు యూదులు మరియు అన్యులు యేసుక్రీస్తును గూర్చిన సువార్తకు వారు మనస్తాపము చెంది వారి మీద కోపపడిరి. ఒక సువార్త దండ యాత్రలో బాగంగా, ఫిలిప్పీ పట్టణములో దయ్యము చేత బాదపడుచున్న బాలికకు పౌలు విడుదల కలుగజేసెను. పౌలు, సీల యొక్క సువార్త ద్దయాత్ర ఫలితంగా వారు కొట్టబడి ఖైదీ పాలైరి. ఏమైనప్పటికి పౌలు, సీల ఖైదీలుగా ఉండి కూడా తోటి ఖైదీలకు యేసును గూర్చిన సందేశమును ప్రకటించిరి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దేవుని కుమారుడైన యేసుక్రీస్తును నమ్మడము వలన మాత్రమే రక్షణ పొందగలమని అర్థము చేసుకొనుట.

యవ్వన, వృద్ధులు అందరు రక్షణను గూర్చి నేర్చుకొనుట.

**తీరు, విధము** : (ATTITUDE)

పరిస్థితుల కతీతంగా యేసునందు శాంతిని సంతోషాన్ని కనుగొనుట.

దేవుడు అనుగ్రహించిన దానిని సద్వినియోగము చేసుకొనుట.

**కార్యాలు** :(ACTIONS)

నమ్మి, మారుమనస్సు పొంది రక్షింపబడుట.

ఇతరులకు సూవార్త అందదించడానికి అవకావము కొరకు కనిపెట్టుట.

కుటుంబమంతటిని ప్రభువులోనికి తెచ్చుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

2 తిమోతి 1 : 8 - 9 " కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను, ఆయన ఖైదీనైన నన్ను గూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తిని బట్టి సువార్త నిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము. మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాది కాలముననే క్రీస్తు యేసునందు మనకనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసును మన రక్షుకు ప్రత్యక్షత వలన బయలు పరచబడినదియునైన తన కంపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెపు ఆ క్రీస్తు యేసు మరణమును నిరార్ధకము చేసి జీవమను అక్షయతను సువార్త వలన వెలుగు లోనికి తెచ్చెను".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు** :

అపో ॥ కా 4 : 12, రోమా 10 : 8 - 13, ఎఫెసీ 2 : 1 - 10, 2 తిమోతి 1 : 8 : 9



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. ఎందుకు పౌలు, సీలయు కొట్టబడి ఖైదీలో వేయబడిరి ?
   ( అపో ॥ కా 16 : 23 )
2. పౌలు, మరియు సీలకు వ్యతిరేకంగా ఉపయోగించిన ఆ కఠినమైన హింసను గూర్చిన ఆసక్తి ఏమిటి ?
   ( అపో ॥ కా 16 : 23 - 24 )
3. వారు చెప్పిన దానిని పౌలు మరియు సీలయు యొక్క స్పందన వైఖరి ఏమిటి ?
   ( అపో ॥ కా 16 : 25 )
4. పౌలు, సీలయును ఖైదీలో ఉంచినపుడు వారు ఏమి చేసిరి ?
   ( అపో ॥ కా 16 : 26 : 26 )
5. భూకంపము సంభవించినప్పుడు జైలు అధికారి ఎందుకు తన్ను తాను కత్తితో పొడుచుకొని చంపుకొనబోయెను ?
   ( అపో ॥ కా 16 : 27 )
6. నీవు ఏమియు చేసుకొనవద్దు మేము ఇక్కడనే ఉన్నాము పారిపోలేదని పౌలు,సీలయు జైలు అధికారితో ఎందుకు అన్నారు ?
   ( అపో ॥ కా 16 : 28 )
7. ఎందుకు జైలు అధికారి పౌలలు, సీలయు యొక్క పాదముల యొద్ద పడి, అయ్యలారా రక్షణ పొందుటకు నేనేమి చేయవలెనని అడిగెను ?
   ( అపో ॥ కా 16 : 29 - 30 )
8. ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము అప్పడు నీవు రక్షింపబడుదువు అని చెప్పబడిన మాటలోని అర్థమేమిటి ?
   ( అపో ॥ కా 16 : 31, రోమా 5 : 9, 20 - 21, రోమా 6 : 14, 17 - 18 )
9. పౌలు, సీలయు జైలు అధికారి కొరకు ఏమి చేసిరి జైలు అధికారి ఏమి చేశాడు ?
   ( అపో ॥ కా 16 : 32 - 33 )
10. జైలు అధికారికి గొప్ప ఆనందాన్ని ఇచ్చినదేమిటి ?
    ( అపో ॥ కా 16 : 34 )

**చర్చనీయాంశాలు :**

1. మన జీవితాల్లో క్రీస్తును అనుసరించడము అన్ని వేళల సులువుగా ఉండదు, తరుచుగా కొన్ని కష్టాలకు, బాదలకు ఎలా గురవుతాము ?
( అపో ॥ కా 16 : 23 - 24 )
2. కష్టమైన, కఠినమైన మరియు బాధాకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పడు మన స్పందన ఏమిటి?
( అపో ॥ కా 16 : 25 )
3. ఎక్కడైన పౌలు, సీలయు వలె యేసును గూర్చి ఎలాగు సాక్ష్యమివ్వగలము ?
( అపో ॥ కా 16 : 25 )
4. యేసును ప్రభువుగా అంగీకరించక రక్షణ పొందని వారి జీవితమేమిటి ?
( అపో ॥ కా 16 : 27 )
5. పోగొట్టుకొని, నిస్సహాయులుగా తికమకలో ఉన్న ప్రజలకు నీవు ఏమి చేయగలవు ?
( అపో ॥ కా 16 : 28 )
6. ఆత్మీయతను పోగొట్టుకొన్న వారికి రక్షణ సందేశాన్ని అందించడానికి సిద్దపడడము ఎందుచేత ప్రాముఖ్యమై యున్నది ?
( అపో ॥ కా 16 : 29 - 30 )
7. ఎక్కడ ఒక అవిశ్వాసి రక్షింపబడి క్రైస్తవుడిగా మారును ?
( అపో ॥ కా 16 : 31, రోమా 10 : 8 - 13, ఎఫెసీ 2 : 1 - 10 )
8. అవిశ్వాసి రక్షణ పొందడానికి అవసరమైన ఈ పాఠములోని ఉదాహరణ ఏమిటి ?
( అపో ॥ కా 16 : 32 - 33 )
9. ఒక వ్యక్తి రక్షింపబడడానికి ఈ పాఠము నుండి మనము నేర్చుకొనేది ఏమిటి ?
( అపో ॥ కా 16 : 34 )
( 1 తిమోతి 2 : 3 - 4, మార్కు 16 : 15 - 16 )
10. యేసునందలి విశ్వాసము వలన రక్షణ పొందిన వ్యక్తి ఏమి అందుకొంటాడు ?
( అపో ॥ కా 16 : 34 ) ( గొప్ప సంతోషాన్ని )



## 51. బాప్తీస్మము

**అ.కా. 2 : 22 - 41.**

**అపొస్తలుల కార్యములు 2**

22. ఇశ్రాయేలు వారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచన క్రియలను మీ మధ్యను చేయించి. ఆయనను తన వలన మెప్పు పొందిన వానిగా మీకు కనబరచెను, ఇది మీరే యెరుగుదురు!
23. దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టుల చేత సిలువ వేయించి చంపితిరి.
24. మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను.
25. ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను.
నే నెల్లప్పడు నా యెదుట ప్రభువును చూచుయుంటిని.
ఆయన నా కుడి పార్శ్వమున నున్నాడు గనుక నేను కదల్చబడును.
26. కావున నా హృదయము ఉల్లసించెను, నా నాలుక ఆనందించెను. మరియు నా శరీరము కూడ నిరీక్షణ గలిగి నిలకడగా ఉండును.
27. నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధని కుళ్లు పట్టనియ్యవు
28. నాకు జీవమార్గములు తెలిపితివి. నీ దర్శన మను గ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు.
29. సహోదరులారా, మూల పురుషుడగు దావీదును గూర్చి మీతో నేను ధారాళముగ మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధి చేయబడెను.
30. అతని సమాధి నేటి వరకు మన మధ్యనున్నది. అతడు ప్రవక్తయైయుండెను గనుక అతని గర్భఫలములో నుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదురు. అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి.
31. క్రీస్తు పాతాళములో విడువ బడలేదనియు, ఆయన శరీరము కుళ్లిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను.
32. ఈ యేసును దేవుడు లేపెను దీనికి మే మందరము సాక్షులము.
33. కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును హెచ్చించబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు.
34. దావీదు పరలోకమునకు ఎక్కిపోలేదు. అయితే అతడిట్లనెను. నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాద పీఠముగా ఉంచువరకు
35. నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను.
36. మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను.

37. వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని - సహోదరులారా, మేమేమి చేతుమని పేతురున
కడమ అపొస్తలులను అడుగగా

38 . పేతురు - మీరు మారుమానస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున
బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

39. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు త
యొద్దకు పిలచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను.

40. ఇంకను అనేక విదములైన మాటలతో సాక్ష్యమిచ్చి - మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వే
రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను.

41. కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించ
మూడువేల మంది చేర్చబడిరి.



## 51. బాప్తిస్మము ( అపో ॥ కా 2 : 22 - 41

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- యేసు మృతులలో నుండి లేచిన తరువాత 40 దినాలు తన శిష్యులతో కూడ గడిపెను. ఆయన వాగ్ధానము మేరకు పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో యేసు పరలోకమునకు ఆరోహణమాయెను. యెరూషలేములో వేచి యున్న సమయము తరువాత శిష్యులపై పరిశుద్ధాత్మ క్రుమ్మరింపబడగా వారి నాలుకలు అగ్నితో విబాగింపబడి యేసు యొక్క సువార్తను వారు పలికిరి. నూతన మార్గములో పరిశుద్ధాత్మ శిష్యులకు ముందుగా వెళ్ళుచూ వారిని నడిపించెను, వారి ముందు పడవడమే కాదు వారి మధ్య ఆ పరిశుద్ధాత్మ సంచరించుచుండెను. ఆ సమయములో అనేక దేశముల గుండా అనేక మంది సమకూడి వచ్చిరి. ఆ జనసమూహాము మధ్యలో పేతురు లేచి నిలబడి యేసును గూర్చి మరియు రక్షణ పొందడము గూర్చి వివరించెను.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

బాప్తిస్మపు వాగ్ధానము మరియు సమకూర్పును అర్ధము చేసుకొనుట
బాప్తిస్మము ద్వారా నూతన జన్మ ప్రవేశమని గుర్తించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

పరిశుద్ధాత్మను మన జీవితాల్లోకి ఎంతో ఆనందముతో స్వాగతం పలకాలి.
పాపము నుండి మరల్చబడుట.

**కార్యాలు** :(ACTIONS)

మన చుట్టూ వున్న వారికి యేసు క్రీస్తు సువార్తను బోదించి వారికి బాప్తిస్మము ఇవ్వాలి.
పరిశుద్ధాత్మ మన జీవితాల్లో పని జరిగించుటకు గాను మన హృదయ పూర్వకంగా యేసుకు విదేయులమవ్వాలి.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

గలతీ 3 : 26 - 27 " క్రీస్తు యేసు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తుని ధరించుకొని యున్నారు".
మొదటి పేతురు 3 : 21 " దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదుమనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసు క్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :

యెహె 36 : 24 - 26, మత్తయి 18 : 1 - 4 మార్కు 16 : 16 రోమా 6 : 3 - 4,
గలతీ 3 : 26 - 27, కొలొస్స 2 : 11 - 12, తీతు 3 : 4 - 7, మొదటి పేతురు 3 : 21.

**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. యేసుక్రీస్తును గూర్చి ఏమి చెప్పడానికి పేతురు ప్రయత్నించెను ?
( అపో ॥ కా 2 : 22 - 24 )
2. ఆ జన సమూహము యేసు మరణానికి సంబంధము కలిగి యున్నారనడం ఎందువలన ప్రాముఖ్యమైనది.
( అపో ॥ కా 2 : 23 )
3. పేతురు ఎందుకు కీర్తన 16 లో నుండి రాజైన దావీదును గూర్చి ప్రస్తావించాడు ?
( అపో ॥ కా 2 : 25 - 28 )
4. క్రీస్తు పాతాళములో విడువబడలేదని, ఆయన శరీరము కుళ్ళు పట్టలేదనియు మరియు యేసుక్రీస్తు పునరుత్థానమును గూర్చి ఎలా పేతురు వివరణ ఇవ్వగలిగాడు ?
( అపో ॥ 2 : 31 - 32 )
5. ఇశ్రాయేలీయులనుద్దేశించి మీరు ఆయనను సిలువ వేసితిరి గాని దేవుడు ప్రభువు గాను క్రీస్తు గాను నియమించాడు అని చెప్పడముతో పేతురు అంతర్యమేమిటి ?
( అపో ॥ కా 2 : 36 )
( వారు పాప క్షమాపణ పొందవలెనని )
6. పేతురు వర్తమానమునకు ఎదురైన ప్రతిస్పందన ఏమిటి ?
( అపో ॥ కా 2 : 37 )
7. వారి జీవితాలలో పరిశుద్ధాత్మ పనిచేసిందనడానికి ఋజువు ఏమిటి ?
( అపో ॥ కా 2 : 37 )
8. మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుడని ఎందుకు పేతురు వారితో చెప్పెను ?
( అపో ॥ కా 2 : 38, అపో ॥ కా 22 : 16 )
9. ఏ విదంగా ప్రజలు బాప్తిస్మము పొందవలెనని పేతురు చెప్పాడు ?
( అపో ॥ కా 2 ం 38, మత్తయి 28 : 19 - 20, మార్కు 16 : 16 )
10. ఈ వాగ్ధానము ఎవరికి చెందునని పేతురు చెప్పెను ?
( అపో ॥ కా 2 : 39 )
11. పేతురు వర్తమానము యొక్క ఫలితమేమిటి ?
( అపో ॥ కా 2 ం 40 - 41 ).



**చర్చనీయాంశాలు :**

1. యేసును చంపిన దెవరు ? పేతురు ఆ జనసమూహముతో సవాలు చేసెను, ఆయన మరణమునకు మనము బాధ్యులమా ?
2. మన స్వపాపమును గ్రహించుట ఎందువలన ప్రాముఖ్యమై యున్నది ?
( అపో ॥ కా 2 : 22 - 24 )
3. యేసు మృతులలో నుండి లేచుట వలన మనకు ఏమి జరుగును ?
( అపో ॥ కా 2 : 24, 31 - 32 )
4. ఈ వర్తమానము సత్యమని ఖచ్చితంగా మనము ఎలా చెప్పగలము ?
( అపో ॥ కా 2 : 32 )
5. దేవుడు మృతులలో నుండి లేపి ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెనని మనకు తెలుసు, మనలను రక్షించులకు ఆయన శక్తిని గూర్చి ఆ విషయము మనకు ఏమి తెలియజేయుచున్నది ?
( అపో ॥ కా 2 : 32, 36 )
6. పాప బానిసత్వపు కాడి క్రింద ఉన్నవారికి మనము ఎలా సూచనలివ్వాలి ?
( అపో ॥ కా 2 : 38 )
7. ఎవరికి మనము దూరస్తులుగా ఉండాలి ?
( అపో ॥ కా 2 : 38 )
8. యేసు నామములో బాప్తిస్మము పొందిన వారికి ఏమి జరుగుతుంది ?
( అపో ॥ కా 2 : 38 ),
( మొదటి పేతురు 3 : 21, గలతీ 3 : 26 - 27, రోమా 6 : 3 - 4 )
9. ప్రజలకు మనము ఎలా బాప్తిస్మం ఇవ్వాలి ?
( అపో ॥ కా 8 : 36 - 38, యోహాను 3 : 23,)
( యెహె 36 : 25 అపో ॥ కా 16 :33 )
10. మన తరము ఎలా దుర్గతిలో ఉంది, దాని నుండి ఎలా రక్షింపబడగలము ?
( అపో ॥ కా 2 : 39 ).

## 52. మొదటి కొరింథీయులకు

## 11: 20 - 30.

**మొదటి కొరింథీయులకు 11.**

11. అయితే ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు పురుషునికి వేరుగా స్త్రీ లేదు.

12. స్త్రీ పురుషుని నుండి ఏలాగు కలిగెనో ఆలాగే పురుషుడు స్త్రీ మూలముగా కలిగెను గాని సమస్తమైనవి దేవుని మూలముగా కలిగియున్నవి.

13. మీలో మీరే యోచించుకొనుడి, స్త్రీ ముసుకు లేనిదై దేవుని ప్రార్థించుట గనుక

14. పురుషుడు తల వెంట్రుకలు పెంచుకొనుట అతనికి అవమానమని స్వభావసిద్ధముగా మీకు తోచును గదా

15. స్త్రీకి తలవెంట్రుకలు పైట చెంగుగా ఇయ్యబడెను గనుక ఆమె తలవెంట్రుకలు పెంచుకొనుట ఆమెకు ఘనము.

16. ఎవ్వడైనను కలహప్రియుడుగా కనబడిన యెడల మాలోనైనను దేవుని సంఘములో నైనను ఇట్టి ఆచారము లేదని వాడు తెలిసికొనవలెను.

17. మీకు ఈ యాజ్ఞను ఇచ్చుచు మిమ్మును మెచ్చుకొనను మీరు కూడి వచ్చుట యెక్కువ కీడుకేగాని యెక్కువ మేలుకు కాదు

18. మొదటి సంగతి యేమనగా మీరు సంఘమందు కూడియున్నప్పుడు మీలో కక్షలు కలవని వినుచున్నాను

19. మీలో యోగ్యులైన వారెవరో కనబడునట్లు మీలో భిన్నాభిప్రాయములుండక తప్పదు.

20. మీరందరు కూడి వచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యము కాదు

21. ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటె ఒకడు ముందుగా తన మట్టుకు తాను భోజనము చేయుచున్నాడు ఇందువలన ఒకడు ఆకలి గొనును మరియొకడు మృతుడవును ఇదేమి

22. అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లులేవా ? దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరుచుదురా ? మీతో ఏమి చెప్పుదును ? దీనిని గూర్చి మిమ్మును మెచ్చుదును

23. నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి

24. దానిని కిరిచి యిది మీకొరకైన నా శరీరము; నను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను

25. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన ; మీరు దీనిలోనిధి త్రాగునప్పుడెల్లి నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను



26. మీరు ఈ రొట్టెను తిని యీ పాత్రలోనిది త్రాగునపుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు

27. కాబట్టి యెవ్వడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయెక్క శరీరము గూర్చియు రక్తము గూర్చియు అపరాదియగును

28. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను

29. ప్రభువు శరీరముని నివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు

30. ఇందువలననే మీలో అనేకులు బలహీనులను రోగులునై యున్నారు.

## 52. ప్రభురాత్రి భోజనము ( మొదటి కొరింథీ 11 : 20 - 30 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- ప్రభువైన యేసు తానప్పగింపబడిన యొక రాత్రి ఈ ప్రభురాత్రి భోజన సంస్కార ఆరాదన జరిగించెను. పరిశుద్ధసహవాసము. విశ్వాసులు ఈ సహవాసములో పాలు పంపులు పొందుచున్నప్పడు వారు నిజముగా ప్రభువు శరీరములోను రక్తములోను పాలు పొందుచున్నారు. మరియు వారు మరణము నుండి పాపమునుండి తప్పింపబడియున్నారు. యేసు తనను జ్ఞాపకము చేసుకొనుటకు దీనిని చేయుడని శిష్యులతో చెప్పెను. ఇది ఆనాటి శిష్యులకు మాత్రమే కాదు కాని ఈ నాటి విశ్వాసులకు కూడ సంబందించినది. మారు మనస్సు పొంది బాప్తిస్మము ద్వారా సంఘములో చేర్చబడి యిందులో పాలు పంపులు పొందవలెను. మనము అయోగ్యులమైనప్పటికి మన పాపములు క్షమించబడి యోగ్యత పొందడానికి ప్రభువు చేసిన యాగము యొక్క పరమార్ధమే ఇది, దేవుని అంగీకరించునట్లుగా యేసు రక్తము మనపాపములనుండి కడిగి పవిత్ర పరుస్తుంది.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

సంస్కారపు ఆరాధన విశ్వాసి జీవితానికి ఒక పట్టిక లాంటిదని గ్రహించుట

**తీరు, విధము** : (ATTITUDE)

యేసు మన కొరకు తన శరీరాన్ని ఆహారంగాను, తన రక్తాన్ని పానీయంగాను మార్చెనని నమ్ముట.

యేసు సిలువ మీద మన పాపములకు వెల చెల్లించి మనకొరకు ఆయన మరణించెనని నమ్ముట.

**కార్యాలు** :(ACTIONS)

యేసును జ్ఞాపకము చేసుకొనుచు ఇతరులతో వేడుకగా ఈ సంస్కార ఆరాధన జరుపుకొనుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

మొదటి కొరింథీ 11 : 23 - 25 " నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి దానిని విరిచి ఇది మీ కొరకైన నా శరీరము నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే బోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తము వలనైన క్రొత్త నిబంధన మీరు దీనిలోనిది త్రాగునపుడెల్ల నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని చెప్పెను".

మొదటి కొరింథీ 10 : 16 " మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు** :

మత్తయి 26 : 26 - 29, మార్కు 14 : 12 - 26, లూకా 12 : 19 - 13,
యోహాను 6 : 53 - 58, మొదటి కొరింథీ 10 : 14 - 17.



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. కొరిందులో ఉన్న విశ్వాసులు గురించి ప్రభురాత్రి భోజన విషయములో పౌలు యొక్క అభిప్రాయము ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 21 ).
2. ప్రభురాత్రి భోజనమును యేసు ఎప్పుడు స్థాపించెను ?
   ( మొదటి కొరింథీ 11 : 23 )
3. సంస్కార ఆరాధనలో యేసు ఉపయోగించి భౌతిక పదార్ధాలు ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 23,25 ( రొట్టె, ద్రాక్షారసము ) )
4. యేసు ఆ రొట్టెను విరచి ఇది నా శరీరమని ఎందుకు చెప్పెను ?
   ( మొదటి కొరింథీ 11 : 24 )
5. మరొక పాత్రను ఎత్తికొని ఇది నా రక్తము వలనైన క్రొత్త నిబంధన అని ఎందుకు చెప్పెను ?
   ( మొదటి కొరింథీ 11 : 25 ) ( హెబ్రి 9 : 18 - 28 )
6. నన్ను జ్ఞాపకము చేసుకొనుటకు దీనిని చేయుడని చెప్పడములోని అర్ధము ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 24 - 25 )
7. ఎవరు ఆయన శరీరమును రక్తమును తిని త్రాగవలెనని యేసు చెప్పెను ?
   ( మొదటి కొరింథీ 11 : 24 - 25 )
8. ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగునప్పడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును విశ్వాసులు ఎలా ప్రకటిస్తారు ?
   ( మొదటి కొరింథీ 11 : 26 )
9. విశ్వాసులు ఈ ఆరాధన పాల్గొన్నప్పడు జరిగే అపాయములు ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 27, మొదటి కొరింథీ 10 : 21 )
10. ప్రభువు శరీరమని వివేచించక తినడమనగా అర్ధమేమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 29, మొదటి కొరింథీ 10 : 15 - 16 )
11. రొట్టెను, ద్రాక్షారసమును తిని త్రాగేముందు ఆ వ్యక్తి తప్పక చేయవలసినది ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 28, కీర్తన 139 : 23 - 24 )
12. సంసార ఆరాధనకు పస్కా పండుగ భోజనమునకు మద్యగల సమాంతరత ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 26 -29, మొదటి పేతురు 2 : 24 )

**<u>చర్చనీయాంశాలు :</u>**

1. ప్రభువు భోజనమును తీసుకొనేటప్పుడు ఎలాగు దానిని మనము గౌరవించగలరు ?
   ( మొదటి కొరింథీ 11 : 21 )
2. ప్రభువు తానప్పగింపబడిన రాత్రి భోజనములోని ప్రాముఖ్యత ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 23 )
3. విశ్వాసులమైన మనకు రొట్టె, ద్రాక్షారసము ఎటువంటి విలులను సూచిస్తుంది ?
   ( మొదటి కొరింథీ 11 : 23 - 25 )
4. ప్రభువు శరీరమునకు, రక్తమునకు సాదృశ్యమైన రొట్టెను, ద్రాక్షరసమును విశ్వాసులుగా మనము ఎందుకు దానిని జరిగించాలి ?
   ( మొదటి కొరింథీ 11 : 23 - 25 )
5. తరుచుగా మనము సంస్కార ఆరాదనను ఎలా జరిగించాలి ?
   ( మొదటి కొరింథీ 11 : 23 - 25 )
6. సంస్కార ఆరాధనలోని సత్యాన్ని పాత విశ్వాసులు క్రొత్త విశ్వాసులకు వివరించడం ఎందుచేత ప్రాముఖ్యమై యున్నది ?
   ( మొదటి కొరింథీ 11 : 27 )
7. మనలను మనము స్వపరిశీలన చేసుకోవడమనగా ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 28 )
8. సంస్కార ఆరాధనలో ఎవరు పాలుపంపులు పొందాలి ?
   ( మొదటి కొరింథీ 11 : 23 - 29 )
9. సంస్కార ఆరాధనలో జరిగే సేవ ఏమిటి ?
   ( మొదటి కొరింథీ 11 : 23 - 25, మత్త 26 : 26 - 29 )
10. ఈ రోజుల్లో ఈ విదానాన్ని జరిగించడములోని సభ్యత ఏమిటి ?

క్షమాపణ కొరకు వాగ్ధానములు :-

యెషయా 1 : 18 - యెషయా 53 : 5 - మొదటి యోహాను 1 : 8 - 9
కీర్తనలు 103 : 11 -12 - ఎఫెసీ 1 : 7 - కీర్తనలు 32 : 1 - 2
కీర్తనలు 130 : 3 - 4 - రోమా 8 : 1



## <u>53. అ.కా 1 : 3 - 12 మరియు మత్తయి 24 : 27 - 44</u>

**<u>అపొస్తలుల కార్యములు 11.</u>**

3. ఆయన శ్రమ పడిన తరువాత నలువది దినముల వరకు వారి కగపడుచు దేవుని రాజ్యవిషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను, చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను.
4. ఆయన వారికి కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను - మీరు యెరూషలేమునుండి వెళ్లక, నా వలన వినిన తండ్రి యొక్క వాగ్ధానము కొరకు కనిపెట్టుడి.
5. యోహాను నీళ్లతో బాపిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.
6. కాబట్టి వారు కూడివచ్చినప్పడు - ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా ? అని ఆయనను అడుగగా ఆయన.
7. కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు, వాటిని తెలిసికొనుట మీ పనికాదు !
8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములమందంతటను. భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.
9. ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను.
10. ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశము వైపు తేరి చూచుచుండిరి ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారి యొద్ద నిలిచి -
11. - గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు ? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.
12. అప్పడు వారు బలీవల వనమనబడిన కొండనుండి యెరూషలేమునకు తిరిగివెళ్లిరి, ఆ కొండ యెరూషలేమునకు విశ్రాంతి దినమున నడవదగినంత సమీపమున ఉన్నది.

మత్తయి సువార్త 24 : 27, 44

27. మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు ఏలాగు కనబడునో ఆలాగే మనుష్యకుమారుని రాకడయు నుండును.

28. పీనుగు ఎక్కడ ఉన్నదో అక్కడ గద్దలు పోగవును.

29. ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశము నుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు కదలింపబడును,

30. అప్పడు మనుష్యకుమారుని సూచన ఆకాశమందు కనబడును అప్పడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి, భూమిమీదనున్న సకల గోత్రముల వారు రొమ్ము కొట్టు కొందురు.

31. మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును వారు ఆకాశము యొక్క ఈ చివర నుండి ఆ చివర వరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగు చేయరు.

32. అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చ కొనుడి అంజూరపు కొమ్మ లేతదై చిగిరించునప్పడు వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును.

33. ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పడు ఆయన సమీపముననే, ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి.

34. ఇవన్నియు జరుగువరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో చెప్పచున్నాను.

35. ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు

36. అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే ( యెరుగును ) గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు.

37. నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును ఆలాగే ఉండును.

38. జల ప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినమువరకు వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసికొనుచు పెండ్లికిచ్చుచునుండి.



## 53. ఆరోహణము మరియు రెండవ రాకడ

**అపో ॥ కా 1 : 3 - 12, మత్తయి 24 : 27 -44**

**ధ్యానాంశపు - ప్రశ్నావళి**

**పరిచయం**: (INTRODUCTION) :- యేసు ఈ భూమిపై 33 సం ॥ రాలు జీవించాడు. మృతులలో నుండి పునరుత్థానుడైన తరువాత 40 దినాలకు పైగా వున్నాడు. ఈ కాల వ్యవధిలో తన పునరుత్థాన శరీరమును 500 ల మందికి పైగా కనబరుచుకొనెను. మరలా వస్తానని చెప్పాడు కాని ఖచ్ఛితంగా ఎప్పడువస్తాడనే సమయాన్ని మాత్రమే చెప్పలేదు. తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళున్నాన్నని వాగ్ధానము చేసెను. తండ్రి పరిశుద్ధాత్మను పంపిస్తాడు. అది మిమ్మును సర్వసత్యములోనికి నడిపించు మీరు ఏమి చేయవలెనో అది మీకు బోధించి నడిపించునని చెప్పెను యేసు ఆరోహణమై తండ్రి యొద్దకు వెళ్లెను. మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆయన తిరిగి వచ్చునని దేవదూతలు తెలియజేసిరి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

యేసుక్రీస్తు సజీవుడు ఆయన భూమి మీదను పరలోకమందును సర్వాధికారము ఉన్నాడని తెలుసుకొనుట.

తండ్రి మాత్రమే యేసు తిరిగి వచ్చేసమయమును తెలుసునని గ్రహించుట.

ఈ లోకములో మన దినాలు కొన్ని మాత్రమే ఆ తరువాత క్రీస్తుతో కూడ పరలోకమునకు కొని పోబడుదుమని జ్ఞాపకముంచుకొనుట.

**తీరు, విధము** : (ATTITUDE)

యేసుతో కూడ జీవించేవారిని మరలా తనతో కూడ ఉండడానికి కొనిపోబడుదుమని నిరీక్షణ కలిగి యుండుట.

ప్రభువు తిరిగి ఏ సమయములోనైన రావచ్చునని తలంచుట.

**కార్యాలు** :(ACTIONS)

యేసు తిరిగి వచ్చేవరకు పరిశుద్ధాత్మ శక్తి చేత సాక్ష్యమిచ్చు చుండవలెను.

తండ్రి ఇంటి యొక్క జాగ్రత్త కొరకు సిద్దంగా ఉండి గమనించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

మత్తయి 24 : 27 " మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు ఎలాగు కనబడునో అలాగే మనుష్యకుమారుని రాకడయు ఉండును". యోహాను 14 : 3 " నేను వెళ్లి మీకు స్థలము సిద్దపరిచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు :**

లూకా 21 : 12 - 19, యోహాను 6 : 39 - 40, 14 : 1 - 42

మొదటి థెస్స 5 : 1 - 11, 2 తిమోతి 4 : 8, ప్రక 19 : 11 - 26.

**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. యేసు పునరుత్థానుడైన తరువాత 40 దినాల వరకు నిలచియుండడములోని ఉద్దేశ్యము ఏమిటి?
( అపో ॥ కా 1 : 3 )
2. పరలోకమునకు మిమ్మును కొని పోవుదునని ( యేసుకొనిపోబడిన తరువాత ) శిష్యులకు తండ్రి వాగ్ధానము చేయడములోని సంకేతము ఏమిటి ?
( అపో ॥ కా 1 : 4 - 5 )
3. దేవుని రాజ్యము యొక్క సమయమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలం ?
( అపో ॥ కా 1 : 7 )
4. తండ్రి యొద్దకు తిరిగి వచ్చునపుడు యేసు శిష్యులకు అప్పగించిన బాధ్యత ఏమిటి ?
( అపో ॥ కా 1 : 8 )
5. ఏసు ఎలాగు ఆరోహణమాయెను ?
( అపో ॥ కా 1 : 9 - 11 )
6. యేసు యొక్క రెండవ రాకడను గూర్చి మత్తయి 24 వ అధ్యాయపు వివరణ ఏమిటి ?
( మత్తయి 24 : 27 )
7. యేసు క్రీస్తు పరలోకమునుండి ఎలా వస్తాడు ?
( మత్తయి 24 : 30 )
8. క్రీస్తు ప్రత్యక్షమైనప్పడు ఏమి జరుగుతుంది ?
( మత్తయి 24 : 31 )
9. యేసు క్రీస్తు తిరిగి భూమి మీదికి వచ్చే దినమును గూర్చి తెలుసుకొనేది ఏమిటి ?
( మత్తయి 24 : 36 )
10. యేసు తిరిగి వచ్చినపుడు లోకములోని వారి ఆత్మీయస్థితి ఏమిటి ?
( మత్తయి 24 : 38 - 39 )
11. యేసు రాకడ కొరకు మనము ఎలా సిద్దపడాలి ?
( మత్తయి 24 : 42 - 44 )



**చర్చనీయాంశాలు :**

1. యేసు యొక్క పునరుత్థానపు ఋజువులు మనలను ప్రోత్సహిస్తాయా ?
( అపో ॥ కా 1 : 3 )
2. యేసు పరలోకమునకు తిరిగి వెళ్లడం విశ్వాసులుగా మనకు ప్రస్తుత జీవితాలకు ఎలాంటి మార్పును కలుగజేయును ?
( అపో ॥ కా 1 : 4 - 5 )
3. మన జీవితాలలో దేవుని రాకడ సమయమును గురించి జ్ఞాపకముంచుకొనవలసినదేమిటి ?
( అపో ॥ కా 1 : 7, మత్తయి 24 : 36 )
4. యేసు రాకడ కొరకు ఎదురుచూచుచు మనము ఏమి చేయాలి ?
( అపో ॥ కా 1 : 8 )
5. యేసు ఏలాగు ఆరోహణమై పరలోకమునకు వెళ్ళెనో అలాగే తిరిగి మరల మనలను తీసుకొని పోవుటకు వస్తాడని నీకు తెలియునా ?
( అపో ॥ కా 1 : 11 )
6. యేసు ఆరోహణమై పోయి 2000 సం॥ ల గడిచిపోయాయి మరి ఆయన మరల తిరిగి వచ్చునని మనకు ఎలాగు తెలియును ?
( మత్తయి 24 : 30 - 33 )
7. ఆయన తిరిగి రావడము మనకు భాదకరమా ?
( మత్తయి 24 : 27 ) ( లేదు )
8. ఆయన తిరిగి వచ్చేటప్పడు ముందుగా ఎవరిని ఎలా పంపుతాడు ?
( మత్తయి 24 : 31 )
9. దేవుని రాకడ కొరకు మనము ఎలా సిద్దంగా ఉండగలము ?
( మత్తయి 24 : 42 - 42 ), ( మొదటి దెస్స 5 : 1 - 11, 2 పేతు 3 : 10 - 13)
10. యుగాంతమందు జరిగేది ఏమిటి ?
((1) మత్తయి 24 : 1 - 6, (2) మత్తయి 24 : 9 - 14, లూకా 21 : 12 - 19
(3) మత్తయి 24 : 23 - 26 (4) మత్తయి 24 : 27, 29 - 31 లూకా 17 : 26 - 30
మొదటి థెస్స 4 : 16 - 18, 5 : 1 - 11 )

## 54. తీర్పు

### లూకా 16 : 19 - 31.

**లూకా 16.**

19. ధనవంతుడొకడుండెను అతడు ఊదారంగు బట్టలను సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడుచుండువాడు.
20. లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి !
21. అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొనగోరెను, అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను.
22. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రహాము రొమ్మున ( ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను.
23. అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమున్నుఇ అబ్రహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న ) లాజరును చూచి'
24. తండ్రివైనా అబ్రహామా, నా యందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్లలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పెను.
25. తండ్రియైన అబ్రహాము - కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీ కిష్టమైనట్టు సుఖము అనుభవించితివి, అలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము; ఇప్పడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతన పడుచున్నావు.
26. అంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాటగోరువారు దాటి పోజాలకుండునట్లును, అక్కడి వారు మా యొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నదని చెప్పెను.
27. అప్పడతడు - తండ్రీ, అలాగైతే నా కయిదుగురు సహోదరులున్నారు.
28. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను.
29. అందుకు అబ్రహాము - వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు; వారి మాటలు వినవలెనని అతనితో చెప్పగా
30. అతడు - తండ్రివైన అబ్రహామా, ఆలాగు అనవద్దు; మృతులలోనుండి ఒకడు వారియొద్దకు వెళ్లిన యెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను.
31. అందుకతడు - మోషేయు ప్రవక్తలును ( చెప్పిన మాటలు ) వారు వినని యెడల మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను.



## 54. తీర్పు ( లూకా 16 : 19 - 3 )

### ద్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- యేసు ఆత్మీయ విషయాలు బోధించడానికి ఇశ్రాయేలీయులకు అనేక ఉపమానాలు చెప్పాడు. ఆయన తరుచుగా పరలోకమును గూర్చి నరకమును గూర్చియు మరియు తీర్పునే చెప్పెను. ఈ ఉపమాన పద్దతి ప్రాముఖ్యమైన విషయము ఎందుకనగా భౌతిక సంబందమైన వాటిలో నుండి ఆత్మీయ సంగతులు సులువుగా అర్ధమవుతాయి. నిత్యత్వము కొరకు మన ఆత్మీయ జీవితాలు ఎలా హెచ్చించుకోవాలి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

తీర్పు దినము వచ్చుననియు మరియు ఆత్మలు నిత్యత్వమైనవని గుర్తించుట.

ప్రతి వ్యక్తి నిరంతరము జీవించుటకు పరలోకములోకాని నరకములోగాని మిగిలి యుండురు.

**తీరు, విధము** : (ATTITUDE)

నరకము మరియు పరలోకము ఉందని నమ్ముట.

నిత్యత్వము గురించి ఆలోచించుట.

**కార్యాలు** :(ACTIONS)

యేసునందు మన విశ్వాసము ఉండునట్లు జాగ్రత్త పడుట.

నరకము ఉందనే హెచ్చరిక మన చుట్టు వున్న ప్రజలకు చేయుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

ప్రకటన 3 : 20 " ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు** :

మత్తయి 13 : 24 - 30, 36 - 43, 22 : 2 - 14

2 కొరింది 5 : 10, హెబ్రి 9 : 27

ప్రకటన 20 : 12 - 15, 21 : 1 - 8.

**<u>ఈ పాఠమునందలి ప్రశ్నలు</u>**

1. భౌతిక సంబంధమైన ధనవంతుని మరియు లాజరు జీవితములు, వారి ఆత్మీయ జీవితాలను గురించి ఏమి చూపించుచున్నవి?
   ( లూకా 16 : 19 - 21 )
2. ధనవంతుడు మరియు లాజరు చనిపోయిన తరువాత వారు నిత్యత్వములో ఏమి ఎదుర్కొన్నారు?
   ( లూకా 16 : 22 - 25 )
3. ధనవంతుడు అబ్రహాముకు విన్నవించుకొన్న అభ్యర్థనలేమిటి ?
   ( లూకా 16 : 24 - 30 )
4. అబ్రహాముతో ఆ ధనవంతుని యొక్క సంబాషణ ఏమిటి ?
   ( లూకా 16 : 24 - 31 )
5. లాజరు మరియు ఆయన పరిస్థితి ఏమిటి ?
   ( లూకా 16 : 23 )
6. తనకు మరియు నరకమునకు ఏమి ఉందని అబ్రహాము వివరించెను ?
   ( లూకా 16 : 23 )
7. వారి యొద్ద మోషేయు ప్రవక్తలు ఉన్నారు వారు చెప్పిన మాటలు వినని వారు మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరని అబ్రహాము ఇచ్చిన వివరణములోని అర్థమేమిటి ?
   ( లూకా 16 : 29, 31 )
8. యేసు చెప్పిన ఈ ఉపమానములోని చివరి వచనము ( 31 ) నుండి మనము గ్రహించవలసినదేమిటి ?
   ( లూకా 16 : 31 )

( యేసు మృతులలో నుండి లేపబడబోతున్నాడు ఆయన యందు విశ్వాసముంచు వలెననుది).



**<u>చర్చనీయాంశాలు:</u>**

1. మనము కలిగి యున్న ఆరోగ్యము మరియు భాగ్యము ఈ లోకములో మంచి స్థానాన్ని ఇస్తుందా?
   ( లూకా 16 : 19 - 23 )
2. ఒక వ్యక్తి తీర్పును ఎదుర్కొన్నపుడు ఏమి జరుగుతుంది ?
   ( లూకా 16 : 22 )
3. నిత్య నరకములో గడపడానికి నీవు ఎందుకు ఇష్టపడవు ?
   ( లూకా 16 : 23 - 24 )
4. ఈ ఉపమానములో దనవంతుడు అబ్రహామును చూచి ఏమని పిలిచెను ?
   ( లూకా 16 : 23 )
5. ఈ పాఠ్యబాగములో నుండి పరలోకమును గూర్చి ఏమి నేర్చుకొనగలం ?
   ( లూకా 16 : 23 )
6. నరకము మరియు పరలోకము మధ్య వున్న అగాదమును దాటి వెళ్ళుటకు వ్యక్తి యొక్క సామర్థమును గూర్చి ఏమి నేర్చుగలము ?
   ( లూకా 16 : 26 )
7. పరలోకానికి వెళ్ళాలో నరకానికి వెళ్ళాలో నిర్ణయము ఎప్పుడు తీసుకోవాలి ?
   ( లూకా 16 : 27 - 31 )
8. మరణానికి ముందు ఈ భూమిమీద ఎవరి హెచ్చరికలను మనము లక్ష్యపెట్టాలి ?
   ( లూకా 16 : 29, 31 )
9. అవిశ్వాసులకు సువార్తను అందించుటలో మన బాధ్యత ఏమిటి ?
   ( లూకా 16 : 29, 31 )
10. ఆ తీర్పు ఏమిటి ?
   ప్రక 20 : 11 - 15 ( దవళమైన మహాసింహాసనము మొదట తీర్పు )
   ప్రక 14 : 14 - 20 ( ప్రజలు పోగు చేయబడుదురు )
   రోమా 2 : 5 - 11 ( దేవుని యొక్క ఉగ్రత )
   ప్రకటన 16 : 1 - 11 ( బూరల గురించి )
   రోమా 5 : 8 - 9 ( దేవుని ఉగ్రత నుండి ఎలా రక్షింపబడాలి )
   ప్రక 21 : 1 - 8 ( పరలోకపు ఇల్లు గురించి )
   మొదటి పేతురు 1 : 3 - 5 ( అవిశ్వాసులుగా మాట్లాడుట )

## **55. దేవదూతలు**

**అ.కా. 12 : 1 - 19.**

**అపొస్తలుల కార్యములు 12.**

1. దాదాపు అదే కాలమందు రాజైన హేరోదు సంఘపు వారిలో కొందరిని బాధపెట్టుటకు బలాత్కారముగా పట్టుకొని !
2. యోహాను సహోదరుడైన యాకోబును ఖడ్గముతో చంపించెను !
3. ఇది యూదులకు ఇష్టమైన కార్యమని తెలుసుకొని పేతురుని కూడా పట్టుకొనెను. ఆ దినములు పులియని రొట్టెల పండుగ దినములు !
4. అతనిని పట్టుకొని చెరసాలలో వేయించి, పస్కా పండుగైన పిమ్మట ప్రజల యొద్దకు అతనిని తేవలెనని ఉద్దేశించి అతనినీ అప్పగించెను!
5. పేతురు చెరసాలలో ఉండబడెను, సంఘమయితే అతని కొరకు అత్యాశక్తితో దేవునికి ప్రార్థన చేయుచుండెను !
6. హేరోదు అతనిని వెలుపలికి తీసుకొని రావలనని యుండగా ఆ రాత్రియే పేతురు రెండు సంకెళ్లతో బందింపబడి ఇద్దరు సైనికుల మద్య నిద్రించుచుండెను; మరియు కావలివారు చెరసాల కాచుకొనుచుండిరి.
7. ఆదిగో ప్రభువు దూత అతని దగ్గర నిలిచెను; అతడుంచిన గదిలో వెలుగు ప్రకాశించెను. దూత పేతురు ప్రక్కను తట్టి - త్వరగా లెమ్మని చెప్పి అతని లేపగా సంకెళ్ళు అతని చేతుల నుండి ఊడి పడెను!
8. అప్పడు దూత అతనితో - నీవు నడుము కట్టుకొని చెప్పలు తొడుక్కొనమనెను. అతడాలాగు చేసిన తరువాత దూత - నీ వస్త్రము పైన వేసుకొని నా వెంబడి రమ్మని అతడితో చెప్పెను !
9. అతడు వెలుపలికి వచ్చి దూత వెంబడి వెళ్ళి, దూత వలన జరిగినది నిజముగా జరిగెనని గ్రహింపక , తనకు దర్శనము కలిగెనని తలంచెను !
10. మొదటి వావలిని రెండవ కావలిని దాటి పట్టణమునకు పోవు ఇనుపగవి నీ యొద్దకు వచ్చినప్పడు దానంతగ అదే వారికి తెరచుకొనెనను వారు బయలుదేరి ఒక వీధి దాటిన వెంటనే దూత అతనిని విడిచి పోయెను !
11. పేతురుకు తెలివి వచ్చి - ప్రభువు తన దూతను పంపి హేరోదు చేతి నుండియు, యూదులను ప్రజలు నాకు చేయ నుద్దేశించిన వాటన్నిటినుండియు నన్ను తప్పించి యున్నాడని నాకు నిజముగా తెలుయునని అనుకొనెను !
12. ఇట్లు ఆలోచించుకొని అతడు మార్కు అను మారు పేరు గల యోహాను తల్లియైన మరియ ఇంటికి వచ్చెను ; అక్కడ అనేకులు కూడి ప్రార్థన చేయుచుండిరి.
13. అతడు తల వాకిటి తలుపు తట్టుచుండగా రొదే అను చిన్నది ఆలకించుటకు వచ్చెను.
14. ఆమె పేతురు స్వరము గుర్తుపట్టి, సంతోషము చేత తలుపు తీయక లోపలికి పరిగెత్తుకు పోయెను - పేతురు తలుపు దగ్గర నిలుచున్నాడని తెలిపెను !
15. అందుకు వారు - నీవు పిచ్చిదానివనిరి అయితే తాము చెప్పినదే నిజమని ఆమె ధృడముగా చెప్పినపుడు వారు - అతని దూతఅనిరి.



16. పేతురు ఇంకను తట్టుచున్నందున వారు తలుపు తీసి అతనిని చూచి విభ్రాంతినొందిరి.
17. అతడు - ఊరకుండుడని వారికి చేసైగ చేసి, ప్రభువు తన్ను చెరసాలలోనుండి యేలాగు తీసుకొని వచ్చెనో వారికి వివరించి - యాకోబునకును సహోదరులకును ఈ సంగతులు తెలియచేయుడని చెప్పి బయలు దేరి వేరొక చోటుకి వెళ్లెను.
18. తెల్లవారగానే పేతురు ఏమాయెనో అని సైనికులలో కలిగిన గలిబిలి యింతింతకాదు.
19. హేరోదు అతనికోసరము వెదకినపుడు అతడు కనబడినందున కావలివారిని విమర్శించి వారిని చంపకాజ్ఞాపించెను. అటు తరువాత హేరోదు యూదయ నుండి కైసరయకు వెళ్లి అక్కడ నివసించెను.

## 55. దూతలు ( అపో ॥ కా 12 : 1 - 9 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- దేవుడు మానవులను సృజించెను. ఆయన వేరే వారిని కూడ సృజించెను వారు దూతలుగా పిలువబడిరి. దేవదూత ఆత్మీయ శరీరాన్ని ధరించుకొన్నవారు వారు దేవుని సందేశాలను తీసుకొని వెళ్ళడం ద్వారా సేవ చేసేవారు. సర్వశక్తిమంతుడైన ప్రభువును స్తుతించు నిమిత్తము సృజింపబడిన వారు మరియు ఆయన చిత్తమును జరిగించువారు. దూతలు పరిపూర్ణులు. దేవుని అనుసరించుటకు స్వేచ్ఛగలవారు. దురదృష్టవశాత్తు మూడు వంతుల బాగము దేవునిపై తిరుగుబాటు చేయడము ద్వారా పడద్రోయబడి అపవాది అనుచరులుగా మారిరి. ఇందువలన వారు తన స్తానము కోల్పోయి పరలోకమునుండి భూమి పైకి పడద్రోయబడిరి. ఈ పడద్రోయబడిన దూతలే దయ్యాలు, పరలోకమందు సర్వశక్తిమంతుడైన ప్రభువైన దేవుని స్తుతించవలసిన దానికి బదులు సాతాను అనుచరులుగా మారి ప్రజలను పాపములో పడవేయుటకు శోధకులుగా తయారైరి. అంతమందు ఈ దయ్యాలను నాశనము చేయుదనని దేవుడు వాగ్ధానము చేసెను. దేవుని యొక్క సార్వభౌమాధికారపు అంతిమ తీర్పు వరకు వేచి ఉండవలసియున్నది.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దూతలు దేవుని చేత సృజింపబడిన నిత్యమైన ఆత్మీయ సందేశకులని అర్ధము చేసుకొనుట.

పరిపాలన ఆత్మలుగా మన జీవితములో వారు స్థానము కలిగి యున్నారని తెలుసుకొనుట.

దయ్యపు ఒత్తిడి మన ఆత్మకు వ్యతిరేకంగా పోరాటము చేస్తుందని గుర్తించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

దురాత్మకు వ్యతిరేకంగా పోరాటము చేయడానికి దేవుని వాక్యము మరియు దేవుని శక్తి యందు నమ్మకముంచుకొనుట.

సంరక్షణ నిమిత్తము దేవుని దూతల ఒత్తిడితో ప్రోత్సహించబడుట.

**కార్యాలు** :(ACTIONS)

దేవుని బిడ్డలముగా దైవ సార్వభౌమాదికారమునకు విదేయులగుట. సమస్థమును స్వాదీన మందుంచుకొనగల ఆ దేవుని భయపడి ఆయన యందు బలంగా ఉండుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య భాగాలు :**

ఎఫెసీ 6 : 10 - 13 " తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తి వంతులగునట్లు దేవువడిచ్చు కవచముధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను అధికారులతోను ప్రస్తుత అందకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహాముతోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆ పద్దినమందు వారిని ఎదిరించుటకు, సమస్థమును నెరవేర్చిన వారై నిలువ బడుటకు శక్తి మంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :

యెష 14 : 11 - 15, యెహె 28 : 11 - 19, మార్కు 5 : 1 - 15

ఎఫెసీ 6 : 10 -18, హెబ్రి 1 : 5 - 14, ప్రక 12 : 7 - 9, 22 : 8 - 9.



**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. పేతురు అరెస్టు అయిన బౌతికంగా ఏమి జరిగింది ?
   ( అపో ॥ కా 12 : 1 - 4 )
2. పేతురు యొక్క అరెస్టు అనంతరం పేతురుకు ఎలా కాపలా ఇయ్యబడింది ?
   ( అపో ॥ కా 12 : 4, 6 - 10 )
3. పేతురును ఏ దినాలలో ఖైదీలో ఉంచిరి ?
   ( అపో ॥ కా 12 : 3 - 5 )
4. అప్పడు సంఘము ఏమి చేయుచున్నది ?
   ( అపో ॥ కా 12 : 5 )
5. పేతురు ఖైదీలో వేయబడినప్పడు ఆత్మీయంగా జరిగినదేమిటి ?
   ( అపో ॥ కా 12 : 7 )
6. పేతురు ఖైదీలో ఉండగా ఆ గదిలోనికి ప్రవేశించి పేతురును తట్టినదెవరు ?
   ( అపో ॥ కా 12 : 7 - 10 )
7. పేతురు దూతవెంబడి బయటకు వెళ్ళి ఏమి ఆలోచించుచుండెను ?
   ( అపో ॥ కా 12 : 9 )
8. పేతురు మరియు దూత పట్టణము యొక్క ఇనుపగవిని యొద్దకు వచ్చినపుడు ఏమి జరిగింది ?
   ( అపో ॥ కా 12 : 10 )
9. ఎవరు ఈ దూతను పంపెనని పేతురు చెప్పెను ?
   ( అపో ॥ కా 12 : 11 )
10. మరుసటి దినము ఉదయ కాలపు స్పందన ఏమిటి ?
    ( అపో ॥ కా 12 : 18 - 19 )

**చర్చనీయాంశాలు:**

1. సంఘము ప్రార్థించినపుడు జరిగిన దేమిటి ?
   ( అపో ॥ కా 12 : 5, 12 )
2. ఏ విధమైన భౌతిక విషయాలు ప్రభువు పనిలో దాగి వుంటాయి ?
   ( అపో ॥ కా 12 : 6 - 7 )
3. ఎలాగు మన జీవితములోని అవసరతలు తీర్చుటకు త్వరగా దేవుడు తన దూతలను పంపుటకు సమర్థుడు ?
   ( అపో ॥ కా 12 : 7 )
4. భౌతిక రాజ్యముపై దూతలు కలిగియున్న శక్తి ఏమిటి ?
   ( అపో ॥ కా 12 : 7 - 10 )
5. ఆత్మీయ పోరాటములో మనము భౌతికంగా ఎదుర్కొను యుద్ధవాతావరణ పరిస్థితులేమిటి ?
6. దేవుడు యన జీవితాలలో పని చేయడానికి ఎన్నుకొన్నప్పుడు తరుచుగా మన స్పందన ఏమిటి ?
   ( అపో ॥ కా 12 : 9 )
7. ఎందుకు దేవుడు తన దూతలను మన కొరకు పంపుతాడు ?
   ( అపో ॥ కా 12 : 11 )
8. విశ్వాసులు సహజంగా ప్రార్థించినపుడు వారి మనవి నెరవేర్పులో వారివైఖరి ఏమిటి ?
   ( అపో ॥ కా 12 : 16 ) ( అనుమానము )
9. దూతలు చేసిన దానికి అవిశ్వాసుల స్పందనప ఏమిటి ?
   ( అపో ॥ కా 12 : 18 -19 ) ( వారు జరిగిన దానిని వివరించరు )

ఆది 19 : 13, కీర్త 148 : 2 - 5, మత్త 1 : 20, కొలొస్స 1 : 16, 2 : 18, హెబ్రి 1 : 3 - 4, 6, 14, ప్రక 22 : 8, మత్తయి 25 : 41, మార్కు 9 : 20, లూకా 10 : 17, ఎఫెసీ 6 : 12 , ఫిలిప్పీ 2 : 8 - 11, మొదటి తిమోతి 4 : 1, యాకోబు 2 : 19, 2 పేతురు 2 : 4, యూదా 1 : 6.



## 56. సాతాను

## యోబు 1 : 1 - 22

**యోబు 1.**

1. ఊజు దేశమందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యధార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించినవాడు.
2. అతనికి ఏడుగురు కుమారులును ముగ్గురు కుమార్తెలును కలిగిరి.
3. అతనికి ఏడువేల గొఱ్ఱెలును మూడువేల ఒంటెలును ఐదువందల జతల ఎడ్లును ఐదువందల ఆడు గాడిదలును కలిగి, బహుమంది పనివారును అతనికి ఆస్తిగా నుండెను గనుక తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగా నుండెను.
4. అతని కుమారులందరు వంతుల చొప్పున అనుదినము ఒకరికొకరు తమ తమ యిండ్లలో విందు చేయనై కూడున్నడు తమ ముగ్గురు అక్క చెల్లెండ్రు తమతో కలిసి అన్నపానములు పుచ్చుకొనవలెనని వారిని పిలిపించుచు వచ్చిరి.
5. వారి వారి విందు దినములు పూర్తి కాగా యోబు, తన కుమారులు పాపము చేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో అని వారిని పిలువనంపించి వారిని పవిత్రపరచి, అరుణోదయమున లేచి వారిలో ఒక్కొక్కని నిమిత్తమై దహనబలి నర్పించుచు వచ్చెను. యోబు నిత్యము ఆలాగున చేయుచుండెను.
6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తలస్థించెను. ఆ దినమున అపవాదియగు వాడు వారితో కలిసి వచ్చెను.
7. యెహోవా - నీవు ఎక్కడనుండి వచ్చితివని వాని నడుగగా అపవాది - భూమి మీద ఇటు అటు తొరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను.
8. అందుకు యెహోవా నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా ? అతడు యదార్థ వర్తనుడను, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి కలిగి చెడుతనమును విసర్జించినవాడు, భూమిమీద అతనివంటివాడెవడును లేడు.
9. అని అడుగగా అపవాది - యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు కలవాడాయెనా ?
10. నీవు అతనికిని అతని యింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా ? నీవు అతని చేతిపనిని దీవించుచుండుట చేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించి యున్నది.
11. అయినను నీవు ఇపుడు నీ చేయి చాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును అని యెహోవాతో అనగా
12. యెహోవా - ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీ వసమున ఉన్నది, అతనికి మాత్రము ఏ హానియు చేయకూడదని అపవాదికి సెలవియ్యగా వాడు యెహోవా సన్నిధి నుండి బయలు వెళ్లెను.
13. ఒక దినమున యోబు కుమారులును కుమార్తెలును తమ అన్నయింట భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయు చుండగా ఒక దూత అతని యొద్దకు వచ్చి
14. ఎద్దులు నాగలి దున్నుచు గాడిదలు వాటి సమీపమున మేయుచుండగా షెబాయీయులు వాటి మీద పడి వాటిని పట్టుకుని పోయి !

15. ఖడ్గములో పనివారిని హతము చేసిరి జరిగినది నీకు తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకొని వచ్చియున్నాననెను.

16. అతడు ఇంక మాటలాడుచుండగా మరియొకడు వచ్చి - దేవుని అగ్ని ఆకాశమునుండి పడి గొఱ్ఱెలను పనివారిని రగులబెట్టి కాల్చివేసెను; దానిని నీకు తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకుని వచ్చియున్నాననెను.

17. అతను ఇంక మాటలాడుచుండగా మరియొకడు వచ్చి - కల్దీయులు మూడు సమూహములుగా వచ్చి ఒంటెల మీద పడి వాటిని కొనిపోయి ఖడ్గము చేత పనివారిని చంపిరి; నీకు దానిని తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకుని వచ్చియున్నాననెను.

18. అతడు మాటలాడుచుండగా వేరొకడు వచ్చి - నీ కుమారులును నీ కుమార్తెలును తమ అన్న యింట భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచుండగా!

19. గొప్ప సుడిగాలి అరణ్యమార్గముగా వచ్చి ఆ యింటి నాలుగు మూలలను కొట్టగా అది యౌవనుల మీద పడినందున వారు చనిపోయిరి; దానిని నీకు తెలియజేయుటకు నేనొక్కడినే తప్పించుకుని వచ్చి యున్నాననెను.

20. అప్పుడు యోబు లేచి తన పై వస్త్రమును చింపుకొని తలవెంట్రుకలు గొరిగించుకొని నేలమీద సాష్టాంగపడి నమస్కారము చేసి ఇట్లనెను !

21. నేను నా తల్లిగర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను, యెహోవా ఇచ్చెను యెహోవా తీసుకొని పోయెను, యెహోవా నామమునకు సుత్తి కలుగునుగాక.

22. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు, దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు.



## 56.అపవాది ( యోబు 1 : 1 - 22 )
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- ప్రభువు సముఖమందు నేరము మోపబడిన అపవాది గొప్ప సంతోషము లేదు. ఆ అపవాది గొప్ప మోసగాడు మరియు అబద్ధమునకు జనకుడు. దేవుని అనేచరులైన వారిని మోసపరిచి నాశనము చేయడానికి నడుము కట్టుకొన్నది. సాతాను వలన నాశనము చేయబడిన వారి యోబు ఒక ఉదాహరణ. యోబు యదార్ధవంతుడు దేవున్ని ప్రేమించి ఆయన యొక్క ధర్మశాస్త్రమునకు విదేయుడైనవాడు. దేవుడు తనకు సంరక్షణ నిచ్చి ఆశీర్వదించినందువలన అనగా అతనికి కలిగిన దాన్ని చుట్టూ కంచె వేసినందున అతడు యదార్ధవంతుడిగా ఉన్నగాని మరేమి కాదని సాతాను యోబు మీద నేరమోపెను. యోబును శోధించడానికి దేవుడు అపవాదికి అనుమతి ఇచ్చెను. అపవాది యొక్క శోదనలో బాగంగా యోబుకు గల సర్వ సంపదలు పోయెను చివరకు తన పిల్లలు కూడా చనిపోయిరి.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

అపవాది యొక్క పధకాలు మనకు వ్యతిరేకంగా ఉంటాయని గుర్తించుట.

అపవాది దేవుని యొక్క అనుమతి లేకుండా ఏమి చేయలేదని గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

అపవాది దేవుని దూతయని అవిదేయత వలన అపవాదిగా మారి ప్రతి విశ్వాసిని శోధించేది అని నమ్మాలి.

అపవాది మరియు దాని అబద్ధమునుండి దేవుని భద్రతకొరకు విశ్వాసముంచుట.

**కార్యాలు** :(ACTIONS)

అపవాది యొక్క మార్గాన్ని, దాని పనులను అడ్డగించుట.

అపవాదిపై విజయము కొరకు యేసువైపు చూచుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

మొదటి పేతురు 5 : 8 - 9 " నిబ్బరమైన బుద్ధి గలవారై మెలుకవగా ఉండుడి ; మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదుమా అని వెదుకుచు తిరుగుచున్నాడు.

లోకమందున్న మీ సహోదరుల యందు ఈ విదమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి విశ్వాసమందు స్థిరులై వానిని ఎదురించుడి".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :

యెష 14 : 12 - 15, యెహె 28 : 12 - 17, యోహాను 10 : 10,

ఎఫెసీ 6 : 10 -18, మొదటి పేతురు 5 : 8 - 9, ప్రక 12 : 7 - 12.

**ఈ పాఠమునందలి ప్రశ్నలు**

1. యోబు యొక్క నైజాన్ని గూర్చి ఎంతోగొప్పగా ఎందుకు వివరించబడింది ?
   ( యోబు 1 : 1, 5 )
2. తూర్పు దిక్కు జనులందరిలో గొప్పవాడై యోబు ఏమి కలిగియుండెను ?
   ( యోబు 1 : 2 - 3 )
3. యోబు తన పిల్లల నిమిత్తము నిరంతరము ఏమి చేసేవాడు ?
   ( యోబు 1 : 4 - 5 )
4. దేవుని సముఖమందు యోబునుద్ధేశించి సాతాను వాడిన మాటమేటి ?
   ( యోబు 1 : 7 - 12 )
5. నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా అని దేవుడు సాతానును అడిగాడు ?
   ( యోబు 1 : 8 )
6. యదార్ధత వలన వచ్చు ఆశీర్వాదము, సంపదకు మరియు దేవుని యందలి విశ్వాసము, భయభక్తులు కలిగి ఉండడము వలన ఆశీర్వారమునకు, సంపదకు మధ్యగల వ్యత్యాసము ఏమిటి ?
   ( యోబు 1 : 9 - 11 )
7. అపవాది ఏమని దేవునితో సవాలు చేసింది ?
   ( యోబు 1 : 11 )
8. సమస్థమును అనగా యోబుకు కలిగిన దానిని ఎందుకు దేవుడు అపవాది చేతికి అప్పగించాడు?
   ( యోబు 1 : 12 )
9. యోబు నుండి సాతాను ఏమి తీసుకొన్నది ?
   ( యోబు 1 : 13 - 19 )
10. సాతాను వలన హింసనుభవిస్తున్నప్పడు యోబు స్పందన ఏమిటి ?
    ( యోబు 1 : 20 )
11. యోబు తనకు కలిగిన దంతయు పోయిన తరువాత కూడా ఎలా ప్రభువును స్తుతించాడు ?
    ( యోబు 1 : 21 )
12. యోబుకు సంబందించిన దానంతటికి ఆయన ( యోబు ) స్పందన ఏమిటి ?
    ( యోబు 1 : 22 )



**చర్చనీయాంశాలు :**

1. ఎవరైనా ఒక క్రైస్తవునిగా నీ జీవితానికి చూసినపుడు, వారు నీ గురించి ఎలా వివరిస్తారు ? నిందారహితుడవనా ? నీతిగలవాడవనా ? దేవునికి భయపడువాడవనా ? ( అపవాదిని) దురాత్మను ఎదిరించువాడవనా ?
   ( యోబు 1 : 1 ) ( వ్యక్తిగతస్పందన )
2. క్రైస్తవులముగా పాపము పట్ల మన వైఖరి ఏమిటి ?
   ( యోబు 1 : 4 - 5 )
3. అపవాదిని గూర్చి మనము ఏమి నేర్చుకోవచ్చు ?
   ( యోబు 1 : 6, 12 )
4. అపవాది పని ఏమిటి ఎక్కడ అనే దానినుండి మనము ఏమి నేర్చుకొనగలం ?
   ( యోబు 1 : 7 )
5. యోబును గూర్చి దేవుని యెదుట అపవాది మాట్లాడిన మాటనుండి మనము నేర్చుకొనునదేమిటి?
   ( యోబు 1 : 9 - 10 )
6. దేవుని ఆశీర్వాదాలను, సంపదలను మానవులు ఎలా పొందగలరు ?
   ( యోబు 1 : 9 - 11 )
7. క్రైస్తవులముగా మనము సాతానుకు భయపడవలెనా ? ఎందుకు భయపడకూడదు ? ఎందుకు భయపడాలి ?
   ( యోబు 1 : 9 - 10 )
8. విశ్వాసి జీవితము పట్ల అపవాది కోరిక ఏమిటి ?
   ( యోబు 1 : 11 )
9. విశ్వాసములో, శోధనలో మనము దేవుని వైపు ఎలా చూడగలము ?
10. అపవాది ఏ రకమైన శక్తిని కలిగి యున్నదని మనము గుర్తించగలము ?
    ( యోబు 1 : 12 )
11. అపవాది శోధించేటపుడు క్రైస్తవులుగా దానిని ఎదుర్కోవడానికి మనకు ఏమి అవసరమై యున్నది?
    ( యోబు 1 : 21 )
12. దేవుని కొరకు మన భక్తి జీవితాన్ని కాపాడుకొనుటలో ప్రాముఖ్యమైన విషయము ఏమిటి ?
    ( యోబు 1 : 22 )